విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందిరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :16 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | బుధవారం 10 జూన్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




### భారత రాజకీయాల్లో
## అజేయ శకం..

- నెహ్రూ రికార్డు బద్దలు.. ప్రధాని మోదీ భావోద్వేగ పోస్ట్!
- భారత రాజకీయ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం లిఖించబడింది
- సరిగ్గా 12 ఏళ్ల క్రితం 2014 మే 26న దేశ ప్రధానిగా సరికొత్త ప్రస్థానాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ, నేడు అత్యంత అరుదైన చారిత్రక మైలురాయిని అధిగమించారు

### ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు
# ఏఐ టాస్క్‌ఫోర్స్



- వివిధ శాఖలకు కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లను నిర్దేశించిన సీఎం
- పనితీరు అంచనా వేసేలా స్కోరింగ్ విధానం అమలు చేయాలని నిర్ణయం
- ఆర్థిక స్థితిగతులు నిర్దేశించేందుకు ప్రతి నెల 12న నివేదికలు

అమరావతి

ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఏఐ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా డేటా డ్రివెన్ గవర్నెన్సుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలు, కీ-పెర్ఫార్మెన్సు ఇండికేటర్లపై సీఎం సమీక్షించారు. క్యాంపు కార్యాలయంలో సమీక్షకు ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ, ఉద్యాన, రవాణా, పర్యాటకశాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి వివిధ ప్రభుత్వ శాఖలకు కీ పెర్ఫార్మెన్సు ఇండికేటర్లను సీఎం నిర్దేశించారు. వివరాలు 2లో..



# రేషన్ దుకాణాల్లో ఇక 'స్టీమ్ రైస్'

- 1,000 మినీ మార్ట్‌ల ఏర్పాటుకు శ్రీకారం
- మధ్యాహ్న భోజన పథకం కింద పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు
- చీజజఖీ సహకారంతో 1,000 మినీ-మార్ట్‌ల ఏర్పాటు
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన

అమరావతి

ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖలో విప్లవాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. త్వరలోనే రేషన్ దుకాణాల ద్వారా నాణ్యమైన 'స్టీమ్ రైస్' (ఆవిరిపై ఉడికించిన బియ్యం) పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. సోమవారం సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు దీటుగా సామాన్యులకు వివరాలు 2లో..



## టెర్రర్ నెట్‌వర్క్‌పై ఎన్ఐఏ నజర్

- హరియాణా, పంజాబ్‌లోని 18 చోట్ల సోదాలు
- నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) దూకుడు
- పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాది షహజాద్ భట్టికి సంబంధించిన మూడు కేసుల్లో పంజాబ్, హరియాణాలో దాడులు
- పలు ఆధారాలు స్వాధీనం

## అయోధ్య రామమందిరానికి రూ.500 కోట్లకు పైగా విరాళాలు

- రోజుకు సగటున రూ.8 లక్షల ఆదాయం
- ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగినప్పటి నుంచి సుమారు 15 కోట్లకు పైగా ప్రజల ఆలయ సందర్శన
- ఒక్కో భక్తుడి నుంచి సగటున రూ.33 కంటే ఎక్కువ విరాళం



### సరికొత్త రాజకీయ
# సమీకరణాలు

- పార్లమెంటులో 2/3 మెజార్టీ సాధించే దిశగా ఎన్డీఏ
- కీలక బిల్లుల ఆమోదానికి మోదీ సర్కార్ ప్లాన్?!
- టీఎంసీ ఎంపీల తిరుగుబాటుతో పాటు డీఎంకే ఎంపీల మద్దతు కోరే అవకాశం
- మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వచ్చే వర్షాకాల సమావేశాల్లోనే మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం




హైదరాబాద్

తమిళనాడు, పశ్చిమ బంగాల్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేశ రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నారు. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల తిరుగుబాటు సరికొత్త సమీకరణాలకు తెరలేపింది. ఈ పరిణామాలు కేంద్రంలోని చీణూ ప్రభుత్వానికి భారీ ఊరటనిచ్చేలా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే మోదీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వచ్చే వర్షాకాల సమావేశాల్లోనే మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' వంటి కీలక బిల్లులను ఆమోదించుకునేందుకు చర్యలు వివరాలు 2లో..

## దేశ భద్రతకు వ్యూహాత్మక సొరంగం

- జోజిలా టన్నెల్ చివరి బ్లాస్ట్ విజయవంతం
- ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో నిర్మిస్తున్న జోజిలా టన్నెల్‌లో తుది బ్రేక్‌థ్రూ పూర్తి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సమక్షంలో చివరి బ్లాస్టింగ్ నిర్వహణ
- ఇప్పటికే 85 శాతం పనులు





విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదం

## బాధిత కుటుంబాలకు మంత్రి లోకేశ్ పరామర్శ

- స్టీల్‌ప్లాంట్ ప్రమాద మృతుల కుటుంబసభ్యులకు మంత్రి లోకేశ్ పరామర్శ
- కేజీహెచ్‌లో బాధిత కుటుంబాలకు కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, లోకేశ్, ఎంపీ శ్రీభరత్, అనిత
- ప్రమాదం జరిగిన తీరును కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్న లోకేశ్

# మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం

- విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదస్థలిని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- కార్మికుల నుంచి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్న పవన్
- క్షతగాత్రులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం



అమరావతి

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అత్యవసర చికిత్స పొందుతున్న బాధితులను విశాఖ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. ముగ్గురు బాధితులను, వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఘటన జరిగినప్పుడు షిఫ్ట్‌లో ఎంతమంది ఉన్నారని ఆరా తీశారు. ప్రమాదానికి గల కారణాలను, ఆ సమయంలో అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిపై కిమ్స్ ఆసుపత్రి మేనేజ్‌మెంట్, నిపుణులైన వైద్య బృందంతో పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా సమీక్షించారు. బాధితులకు ఎలాంటి లోటు లేకుండా అత్యుత్తమ, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని బాధితులకు పవన్‌కల్యాణ్ భరోసా ఇచ్చారు. విశాఖ స్టీల్ వివరాలు 2లో..

# దేశ భద్రతకు వ్యూహాత్మక సొరంగం

దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన జోజిలా టన్నెల్ నిర్మాణం చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. జమ్మకశ్మీర్‌లోని భారీ సొరంగ నిర్మాణంలో తుది బ్రేక్‌త్రూ బ్లాస్టింగ్ విజయవంతంగా పూర్తయింది. దశాబ్దాలుగా కశ్మీర్ లోయ, లద్దాఖ్ మధ్య ఏడాది పొడవునా రవాణా సౌకర్యం కల్పించాలనే కల సాకారానికి ఇది కీలక అడుగుగా నిలిచింది. లద్దాఖ్‌లోని మీనామార్గ్ ఈస్ట్ పోర్టల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రిమోట్ బటన్ నొక్కి చివరి పేల్చివేత ప్రక్రియను ప్రారంభించారు. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. సొరంగం రెండు వైపులను కలిపే చివరి 2.5 మీటర్ల రాతి పొరను పేల్చివేయడంతో బ్రేక్‌త్రూ విజయవంతమైంది.

### ప్రజలకు అందుబాటులోకి అప్పుడే

ఈ సందర్భంగా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రణాళికలో నిర్ణయించిన గడువు కంటే ఆరు నెలల ముందుగానే ఈ కీలక దశను పూర్తి చేశారు. నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (చీఎ×ణజూ) పర్యవేక్షణలో సాగుతున్న ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 85 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను పూర్తి చేసి 2028 ఫిబ్రవరి నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
సముద్రమట్టానికి సుమారు 11,578 అడుగుల ఎత్తులో నిర్మిస్తున్న జోజిలా టన్నెల్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో ఉన్న సింగిల్ ట్యూబ్, ద్విముఖ రహదారి సొరంగంగా గుర్తింపు పొందనుంది. మొత్తం 13.153 కిలోమీటర్ల పొడవున్న ఈ టన్నెల్ కశ్మీర్‌లోని సోన్‌మార్గ్ సమీపంలోని బాల్తాల్ ప్రాంతాన్ని, లద్దాఖ్‌లోని ద్రాస్- కార్గిల్ సమీపంలోని మీనామార్గ్‌తో అనుసంధానిస్తుంది. జోజిలా పాస్ ప్రాంతంలో ప్రతి ఏడాది శీతాకాలంలో భారీ మంచు కురవడం వల్ల రహదారి రవాణా నెలల తరబడి నిలిచిపోతుంది. దీంతో లద్దాఖ్ ప్రాంతం దేశంలోని మిగతా ప్రాంతాలతో సంబంధాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

### కేవలం 15 నిమిషాల్లో

టన్నెల్ అందుబాటులోకి వస్తే ఏడాదంతా అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో రాకపోకలు సాగేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం శ్రీనగర్ నుంచి లద్దాఖ్‌కు జోజిలా మార్గంలో ప్రయాణించడానికి గంట నుంచి గంటన్నర వరకు సమయం పడుతోంది. మంచు, కొండచరియలు, ట్రాఫిక్



అంతరాయాల కారణంగా మరింత ఆలస్యం కూడా అవుతోంది. అయితే జోజిలా టన్నెల్ ప్రారంభమైతే ఈ ప్రయాణ సమయం కేవలం 15 నిమిషాలకు తగ్గిపోతుందని అధికారులు చెబుతున్నారు. ఇది ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలకు కొత్త ఊపునివ్వనుంది. ఈ టన్నెల్ వ్యూహాత్మకంగా కూడా అత్యంత కీలకమైనది. 1999 కార్గిల్ యుద్ధం సమయంలో లద్దాఖ్ ప్రాంతానికి ఏడాదంతా రహదారి అనుసంధానం అవసరం ఎంత ముఖ్యమో దేశం గుర్తించింది. టన్నెల్ పూర్తయిన తర్వాత సరిహద్దు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న సైనిక బలగాలకు అవసరమైన సామగ్రి, సిబ్బంది వేగంగా తరలించే అవకాశం ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో సైనిక అవసరాలకు ఇది కీలక మౌలిక సదుపాయంగా మారనుంది.

### వింటర్ టూరిజం అభివృద్ధికి దోహదం

జియోటెక్నికల్ నిపుణుడు జనక్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ, ఇంత ఎత్తులో ఇలాంటి భారీ టన్నెల్ నిర్మాణం దేశానికి గర్వకారణమన్నారు. పర్యాటక రంగానికి ఇది పెద్ద ఊతమిస్తుందని తెలిపారు. గతంలో శీతాకాలంలో లద్దాఖ్ చేరుకోలేక పర్యాటకులు శ్రీనగర్‌లోనే చిక్కుకుపోయేవారని, ఇకపై ఏడాదంతా లద్దాఖ్‌ను సందర్శించే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా వింటర్ టూరిజం అభివృద్ధికి ఈ టన్నెల్ దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు ఇంజినీర్లు తెలిపిన వివరాల ప్రకారం, టన్నెల్ నిర్మాణంలో అత్యాధునిక న్యూ ఆస్ట్రియన్ టన్నెలింగ్ మెథడ్‌ను ఉపయోగించారు. హిమాలయ ప్రాంతంలోని క్లిష్ట భౌగోళిక పరిస్థితులను అధిగమిస్తూ ఈ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. టన్నెల్‌లో గాలి ప్రసరణ, విద్యుత్ సరఫరా, అగ్నిమాపక వ్యవస్థలు, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలకు అనుగుణంగా ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.

### రూ.6,500 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు

టన్నెల్ పైభాగం నుంచి లోపలికి మూడు నిలువు షాఫ్టులను నిర్మిస్తున్నారు. వీటి ద్వారా గాలి, వెలుతురు ప్రసరణతో పాటు ప్రమాదాలు సంభవించినప్పుడు సహాయక చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది. అప్రోచ్ రోడ్లు, వంతెనలతో కలిపి ఈ మొత్తం ప్రాజెక్టు పొడవు దాదాపు 31 కిలోమీటర్లుగా ఉంటుంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (వీజు×ూ) ఈ భారీ ప్రాజెక్టును నిర్మిస్తోంది. సుమారు రూ.6,500 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కశ్మీర్–లద్దాఖ్ ప్రాంతాల మధ్య సామాజిక, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలుకుతూ జోజిలా టన్నెల్ నిర్మాణం తుది దశకు చేరుకోవడం దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో చరిత్రాత్మక అధ్యాయంగా నిలవనుంది.

# సరికొత్త రాజకీయ సమీకరణాలు

-మొదటిపేజీ తరువాయి
చేపట్టింది. వీరి సాయంతో ఈ బిల్లులను ఆమోదం పొందేలా ప్రణాళికలు రచిస్తోంది. 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల సరిహద్దులను మార్చేందుకు ఉద్దేశించిన డిలిమిటేషన్ బిల్లు ఇటీవల లోక్‌సభలో వీగిపోయింది. రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల మెజార్టీ ఎన్డీఏకు లేకపోవడంతో బిల్లు ఆమోదం పొందలేదు. ఫలితంగా ఈ బిల్లుతో ముడిపడి ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా వీగిపోయింది. అయితే ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. ూవీజకి మొత్తం 29 మంది ఎంపీలు ఉండగా, ఆ పార్టీ తిరుగుబాటు ఎంపీ కాకోలి ఘోష్ దస్తీదార్ తమకు లోక్‌సభలో 20 మంది ఎంపీల మద్దతు ఉందని ప్రకటించడం సంచలనంగా మారింది. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం పార్టీ చీలికకు అవసరమైన సంఖ్య కంటే ఒక సీటు ఎక్కువే ఉంది. ఈ రెబెల్ ఎంపీలంతా కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ నివాసంలో సమావేశమై చీణాూకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. ఒకవేళ 20 మంది ూవీజ రెబల్ ఎంపీలు ప్రత్యేక కూటమిగా ఏర్పడి ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తే లోక్‌సభలో ఎన్డీఏ బలం 300 మార్కును దాటనుంది.

### డీఎంకే నుంచి కూడా షరతులతో కూడిన మద్దతు పొందేందుకు చర్చలు

మరోవైపు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీ కాంగ్రెస్ వైఖరిపై నిరసనగా ఇండీ కూటమి నుంచి వైదొలిగింది. ఈ నేపథ్యంలో అవకాశాన్ని ఉపయోగించి డీఎంకే నుంచి కూడా షరతులతో కూడిన మద్దతు పొందేందుకు బీజేపీ చర్చలు జరుపుతోంది. ఒకవేళ ఇది సఫలమైతే ఎన్డీఏకు మూడింట రెండు వంతుల మెజార్టీ మరింత సులువుగా మారుతుంది. కాంగ్రెస్? తీరుతో విసిగిపోయిన డీఎంకేకు చెందిన 22 మంది ఎంపీలు మద్దతు ఇచ్చే అవకాశం పెరిగిందని తెలుస్తోంది.

### మ్యాజిక్ ఫిగర్‌కు కేవలం 12 ఓట్ల దూరంలో ఎన్డీఏ

కాగా, ప్రస్తుతం లోక్‌సభలో 543 స్థానాలకు ముగ్గురు ఎంపీల మరణంతో మూడు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఫలితంగా మూడింట రెండు వంతుల మెజార్టీకి 360 మంది ఎంపీల మద్దతు అవసరం ఉంటుంది. అటు ప్రస్తుతం ఎన్డీఏ బలం 293 కాగా 20 మంది ూవీజ రెబెల్ ఎంపీల మద్దతుతో 313కు చేరనుంది. వీరితో పాటు 22 మంది ఎంపీలు ఉన్న డీఎంకే మద్దతు కూడా లభిస్తే చీణాూ బలం 335కు చేరుతుంది. వీరితో పాటు ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (ఖదీ)కు చెందిన తొమ్మిది మంది ఎంపీలపైనా ఎన్?డీఏ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వారిలో కూడా చీలిక ఏర్పడితే అదనంగా మరో ఆరుగురు ఎంపీల మద్దతుతో మొత్తం సంఖ్య 341కి చేరే అవకాశం ఉంది. ఇటీవల కీలక బిల్లుల సమయంలో క్రాస్ ఓటింగ్‌ను దృష్టిలో పెట్టుకుంటే చీణాూకు 348 మంది ఎంపీల మద్దతు లభిస్తుందనే అంచనా వేస్తున్నారు. ఫలితంగా మ్యాజిక్ ఫిగర్ అయిన 360కి ఎన్డీఏ కేవలం 12 ఓట్ల దూరంలో నిలవనుంది. అయితే, మిగిలిన ఈ కొద్దిపాటి వ్యత్యాసాన్ని చిన్న పార్టీలు, స్వతంత్రులు ద్వారా అధిగమించవచ్చని బీజేపీ ధీమాతో ఉంది.

### రాజ్యసభలోనూ ఎన్డీఏకు మూడింట రెండు వంతుల మెజార్టీ!

మరోవైపు రాజ్యసభలోనూ ఎన్డీఏ మూడింట రెండు వంతుల మెజార్టీకి చేరువవుతోంది. రాజ్యసభలో టీఎంసీకి ఉన్న 13 మంది ఎంపీల్లో సుఖేందు శేఖర్ రాయ్ ఇప్పటికే రాజీనామా చేశారు. ఆయన త్వరలోనే బీజేపీ తరపున మళ్లీ రాజ్యసభకు ఎన్నికయ్యే అవకాశం ఉంది. మిగిలిన వారిలో మరికొందరు టీఎంసీ ఎంపీలు కూడా రాజీనామా చేసి, ఉపఎన్నికల ద్వారా బీజేపీ తరపున రాజ్యసభలో అడుగుపెట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎగువసభలో ఎన్డీఏ బలం ఇప్పటికే 150 దాటింది. అక్కడ ణవీఖకు ఉన్న 8 మంది ఎంపీలు కూడా మద్దతిస్తే, మూడింట రెండు వంతుల మెజార్టీ మార్కు అయిన 164 ను అందుకోవడం ఎన్డీఏకు నల్లేరుపై నడకే కానుంది. ఈ నేపథ్యంలో వచ్చే వర్షాకాల సమావేశాల్లో అత్యంత కీలకమైన బిల్లులను తీసుకురావడానికి చీణాూ ప్రభుత్వం కసరత్తు చేస్తోందని సీనియర్ బీజేపీ నాయకుడు ఒకరు తెలిపారు. ఇదిలా ఉండగా, రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించడానికి ప్రత్యేక మెజారిటీ అవసరం. దీని ప్రకారం, సభలో మొత్తం సభ్యుల్లో కనీసం సగం మంది హాజరు కావాలి. హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండు వంతుల మెజారిటీ లభిస్తేనే బిల్లు ఆమోదం పొందుతుంది. ఏప్రిల్?లో జరిగిన ఓటింగ్ సమయంలో 528 మంది ఎంపీలు హాజరయ్యారు. దీనివల్ల మూడింట రెండు వంతుల మెజారిటీకి అవసరమైన సంఖ్య 352గా నిర్ణయమైంది. ఈ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. ఫలితంగా 54 ఓట్ల తేడాతో బిల్లు వీగిపోయింది.

# 12 న్యూక్లియర్ ఆయుధాలు మోహరింపు ఇండియా వ్యూహాత్మక మార్పు!

**న్యూఢిల్లీ:** అణ్వాయుధ విధానానికి సంబంధించి ఇండియా ముఖ్యమైన అణు వ్యూహాత్మక మార్పుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో తొలిసారిగా 12 అణ్వాయుధాలను మోహరించిందంటూ అంతర్జాతీయ పరిశోధన సంస్థ (సిప్రి) రిపోర్ట్ సంచలనంగా మారింది. అణ్వాయుధ సామర్థ్యాన్ని పెంచుకునే క్రమంలో ఇప్పటికే దేశం వద్ద 190 అణ్వాయుధాలుఉన్నాయని ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆయుధ పర్యవేక్షణ సంస్థ ఈ నివేదిక తాజాగా విడుదల చేసింది. స్టాక్‌హోమ్ అంతర్జాతీయ శాంతి పరిశోధనా సంస్థ తాజా నివేదిక ప్రకారం భారతదేశం మొట్టమొదటి సారిగా 12 అణ్వాయుధాలను మోహరించింది. భారతదేశం తన దశాబ్దాల కాలపు అణువిధానాన్ని పక్కనబెట్టి, తొలిసారిగా 12 అణు వార్‌హెడ్‌లను వ్యూహాత్మకంగా మోహరించింది. గతంలో అణు వార్‌హెడ్‌లను, వాటిని ప్రయోగించే క్షిపణులను వేర్వేరు నిల్వ కేంద్రాలలో భద్రపరిచే విధానాన్ని (ావజూఖతీఛ్వ ాశీతీఎస్త్రవ ాశీశ్రీఱఎఃం) భారత్ అనుసరించేది. అయితే ఇప్పుడు వాటిని సిద్ధంగా ఉంచడం ద్వారా దేశ రక్షణలో ఉన్నత స్థాయి సంసిద్ధతకు సంకేతమని తెలిపింది. శాంతిసమయంలో కూడా క్షిపణులను సిద్ధంగా




ఉంచడం, సముద్రంలో నిరంతర నిఘా లాంటి చర్యలు భారతదేశ రక్షణ సంసిద్ధతను సరికొత్త స్థాయికి తీసుకెళ్లాయని నివేదిక వెల్లడిస్తోంది. అయితే దశాబ్దాలుగా అణ్వాయుధాలను, వాటిని ప్రయోగించే వ్యవస్థలను వేర్వేరు నిల్వ కేంద్రాలలో ఉంచే విధానానికి బదులుగా ఇది విరుద్ధమైన చర్య అని పేర్కొంది. నివేదికలోని ముఖ్యాంశాలు
భారత అణు చరిత్రలో ఈ వార్‌హెడ్‌లను కేవలం నిల్వ ఉంచడమే కాకుండా, ప్రయోగానికి సిద్ధంగా ఉన్నట్లు వర్గీకరించడం ఇదే మొదటిసారి. ఈ 12 వార్‌హెడ్‌లను క్షిపణులతో అనుసంధానించడం లేదా సముద్రగర్భ నిఘా నిర్వహించే అణు జలాంతర్గాములపై ఉంచడం ద్వారా క్షేత్రస్థాయి దళాల వద్ద సిద్ధంగా ఉంచారు. 2026 జనవరి నాటికి భారతదేశం వద్ద ఉన్న మొత్తం అణు ఆయుధాల సంఖ్య 190కి చేరిందని అంచనా (గత ఏడాదితో పోలిస్తే స్వల్పంగా పెరిగింది). ఇవి వైమానిక, భూతల మరియు సముద్ర రక్షణ వ్యవస్థలతో అనుసంధానించబడి ఉన్నాయి.

### "నో ఫస్ట్ యూజ్" విధానం

అణ్వాయుద విధానంలో వ్యూహాత్మక మార్పు జరిగినప్పటికీ, ఇండియా తన ప్రాథమిక అణు విధానమైన "నో ఫస్ట్ యూజ్" (మొదటగా అణు దాడి చేయకూడదు) అనే సూత్రానికే కట్టుబడి ఉంది. శత్రు దేశాలు అణు దాడికి పాల్పడితే మాత్రమే, ప్రతీకార చర్యగా మాత్రమే, భారత్ తన అణు ఆయుధాలను ఉపయోగిస్తుంది. అంతేకాదు భారతదేశం పమర్థవంతమైన అణ్వాయుధాలను కలిగి ఉంది. ఈ సామర్థ్యం ఆయుధ పోటీలో పాల్గొనడానికి కాకుండా, కేవలం దురాక్రమణదారులను నిరోధించడానికే రూపొందించబడింది. భారత్ అణుసామర్థ్యం పరిమితమైనప్పటికీ, దీన్ని ఆయుధాల పోటీ కోసం కాకుండా, దేశ రక్షణ కవచంగా మాత్రమే భావిస్తుంది.

## భారత రాజకీయాల్లో అజేయ శకం..

భారత రాజకీయ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం లిఖించబడింది. సరిగ్గా 12 ఏళ్ల క్రితం 2014 మే 26న దేశ ప్రధానిగా సరికొత్త ప్రస్థానాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ, నేడు అత్యంత అరుదైన చారిత్రక మైలురాయిని అధిగమించారు. స్వతంత్ర భారతదేశంలో అత్యధిక కాలం పాటు నిరంతరాయంగా అధికారంలో కొనసాగిన ఎన్నికైన ప్రధానిగా సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఈ క్రమంలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న సుదీర్ఘ కాలపు రికార్డును ప్రధాని మోదీ బద్దలు కొట్టారు. జూన్ 9 నాటికి ఆయన పదవిలో విజయవంతంగా 4,398 రోజులను పూర్తి చేసుకుని సరికొత్త చరిత్ర సృష్టించారు. అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తయిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం (జూన్ 09) సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. "మా ప్రభుత్వపు గత 12 సంవత్సరాల పాలన కేవలం అధికార పీఠం కోసం కాదు.. అది దేశ ప్రజల విశ్వాసం, సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అంకితమైంది. 140 కోట్ల దేశ ప్రజల అండదండలు, ఆశీస్సులతో, 'దేశమే ప్రథమం' అనే ఏకైక స్ఫూర్తితో మా ప్రయాణం సాగింది. దేశ ప్రగతికి చోదక శక్తులైన యువత, మహిళలు, శ్రామికులు, మన రైతు సోదర సోదరీమణులకు సాధికారత కల్పించడంలో మేము అన్ని విధాలా కృషి చేశాము" అని ప్రధాని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పన నుండి డిజిటల్ విప్లవం వరకు భారతదేశం సాధించిన అద్భుత విజయాలను ఆయన ప్రస్తావించారు. "మన అవిశ్రాంత కృషి ఫలితంగానే నేడు దేశం ప్రపంచవ్యాప్తంగా ఒక సరికొత్త గుర్తింపును, గౌరవాన్ని పొందింది. 2047 నాటికి 'వికసిత్ భారత్' అనే మహోన్నత సంకల్పాన్ని సాకారం చేసుకునేందుకు సేవ, సుపరిపాలన, శ్రేయస్సు అనే ఈ మార్గంలో మనం మరింత వేగంగా ముందుకు సాగుతూనే ఉంటాం" అని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. 2014 మే 26న తొలిసారి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ, 2019లో రెండోసారి మరింత భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొంది, 2024 జూన్ 9న ఆయన వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నెహ్రూ రికార్డు వైపు అడుగులు వేశారు. నేటితో సరిగ్గా జూన్ 9 మంగళవారం ఆయన మూడో విడత పాలనలోకి అడుగుపెట్టి సరిగ్గా రెండేళ్లు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, అత్యధిక కాలం పాటు దేశాన్ని నిరంతరాయంగా నడిపించిన ఏకైక నాయకుడిగా నిలిచారు. గడిచిన 12 ఏళ్ల మోదీ హయాంలో భారతదేశం ఆర్థికంగా, సాంకేతికంగా ఎంతో బలోపేతమైంది. యూపీఐ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లతో ప్రపంచానికి సరికొత్త పాఠాలు నేర్పింది. ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో వెనుకబడి ఉన్న భారత్, నేడు గ్లోబల్ లీడర్‌గా ఎదిగింది. అంతర్జాతీయ వేదికలపై భారతదేశం తీసుకునే నిర్ణయాలు నేడు ప్రపంచ గమనాన్ని శాసిస్తున్నాయి. ప్రధాని మోదీ సాధించిన ఈ చారిత్రక మైలురాయిపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## టెర్రర్ నెట్‌వర్క్‌పై ఎన్ఐఏ నజర్

పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాది షహజాద్ భట్టికి సంబంధించిన మూడు ఉగ్రవాద గ్యాంగ్‌స్టర్ నెట్‌వర్క్ కేసులకు సంబంధించి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) మంగళవారం పంజాబ్, హరియాణాలలో 18 చోట్ల సోదాలు నిర్వహించింది. సంబంధిత సమాచారాన్ని సేకరించేందుకు పలువురిని విచారించింది.




ఈ మూడు కేసుల్లో ఎన్ఐఏ నిఘాలో ఉన్న వ్యక్తుల కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, ఆర్థిక లావాదేవీలు, కార్యకలాపాలకు సంబంధించిన సమాచారంతో పాటు, పలు డిజిటల్ డివైజ్‌లు, పత్రాలను కూడా స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు ఎన్ఐఏ ప్రకటన విడుదల చేసింది.

### ఎన్ఐఏ ప్రకటనలో ఏముందంటే?

హరియాణా, పంజాబ్‌లోని తొమ్మిది జిల్లాల్లోని 18 ప్రాంతాల్లో తమ బృందాలు సోదాలు చేపట్టాయని ఎన్ఐఏ తెలిపింది. సరిహద్దుల అవతల జరుగుతున్న భారీ కుట్రను ఛేదించేందుకు సోదాల సమయంలో సేకరించిన సమాచారం, సాక్ష్యాలను ఫోరెన్సిక్, సాంకేతిక పరీక్షల కోసం పంపినట్లు పేర్కొంది. గ్యాంగ్‌స్టర్ నుంచి ఉగ్రవాదిగా మారిన షహజాద్ భట్టి నడుపుతున్న నెట్‌వర్క్ వెనుక ఉన్న భారీ కుట్రను ఛేదించే లక్ష్యంతో సాగుతున్న దర్యాప్తులో భాగంగా, తదుపరి విచారణ కోసం కొందరు వ్యక్తులకు నోటీసులు జారీ చేసినట్లు స్పష్టం చేసింది. భట్టి సహచరులను, ఈ మూడు కేసులకు సంబంధించి ఉగ్ర కుట్రతో సంబంధం ఉన్న ఇతరులను గుర్తించేందుకు ఈ సోదాలు జరిపామని వివరించింది.

## అయోధ్య రామమందిరానికి రూ.500 కోట్లకు పైగా విరాళాలు

అయోధ్య రామమందిరాన్ని సందర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుండటంతో విరాళాలు కూడా భారీగా అందుతున్నాయి. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగినప్పటి నుంచి సుమారు 15 కోట్లకు పైగా ప్రజలు ఆలయాన్ని సందర్శించినట్లు ట్రస్ట్ వెల్లడించింది. ఫలితంగా రూ.500 కోట్లకు పైగా విరాళాలు అందాయని వివరించింది. వీటిని పారదర్శకంగా సురక్షితంగా భద్రపరుస్తున్నట్లు తెలిపింది. గణాంకాల ప్రకారం ఒక్కో భక్తుడి నుంచి సగటున రూ.33 కంటే ఎక్కువ విరాళం లభిస్తోందని వివరించింది. రామమందిరంలో విరాళాల ప్రక్రియను సులభతరం చేయడానికి ఆరు పెద్ద హుండీలను ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్? అధికారులు తెలిపారు. వీటికి అదనంగా మందిర ప్రాంగణంలోని ఇతర ఆలయాల వద్ద మరో 12 విరాళాల హుండీలను ఉంచినట్లు చెప్పారు. భక్తులు తమ ఇష్టానుసారం నగదు రూపంలో విరాళాలు ఇచ్చి, వెంటనే కంప్యూటరైజ్డ్ రసీదును పొందేందుకు వీలుగా నాలుగు కౌంటర్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ విధానం భక్తులు సులభంగా విరాళాలు ఇవ్వడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి పైసాకు కచ్చితమైన లెక్కలు ఉన్నాయని, ఎటువంటి అక్రమాలు జరగలేదని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ సహా ఇతర అధికారులు నిరంతరం స్పష్టం చేస్తున్నారు. రామమందిరానికి ప్రస్తుతం రోజుకు సగటున రూ.8 నుంచి రూ. 10 లక్షల వరకు విరాళాలు అందుతున్నాయి. ఈ మొత్తం ప్రధానంగా విరాళాల హుండీలు, కౌంటర్ల ద్వారానే వస్తున్నాయి. రామ్ లల్లాను దర్శించుకునేటప్పుడు భక్తులు నేరుగా విరాళాల పెట్టెల్లో డబ్బు వేస్తుంటారు. అదే కౌంటర్ల వద్ద విరాళాలు ఇచ్చేటప్పుడు రసీదు తీసుకునే విధానం ఉంటుంది. పారదర్శకత కోసం విరాళాల ప్రక్రియ అంతా జజుఎ నిఘాలోనే జరుగుతుంది. డబ్బును లెక్కించే ప్రదేశంలో వాయిస్ రికార్డింగ్ సదుపాయంతో కూడిన ఆధునిక జజుఎ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. డబ్బును లెక్కించడానికి ఒక ప్రత్యేక ఏజెన్సీని నియమించారు. ఆరుగురు సిబ్బంది రెండు షిఫ్టుల్లో ఈ లెక్కింపు ప్రక్రియను నిర్వహిస్తారు. వీరికి అదనంగా ట్రస్ట్ నియమించిన అధికారులు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు కూడా ఈ ప్రక్రియలో సహాయపడతారు. భక్తులు అందించిన విరాళాలను లెక్కించిన తర్వాత ఆ నిధులను 'శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' ఖాతాలో జమ చేస్తారు. నిర్ణీత పరిమితులకు అనుగుణంగా డబ్బును బ్యాంక్ ఖాతాలో జమ చేసి మిగిలిన నిధులను ఒక సంచిలో సీల్ చేసి సురక్షితమైన గదిలో భద్రపరుస్తారు. ఆన్‌లైన్ మాధ్యమాలు, చెక్కులు, ఖూ× లేదా విరాళాల పెట్టెల ద్వారా ట్రస్ట్‌కు అందిన నిధులపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆడిట్ నిర్వహిస్తారు. ఇందుకోసం చార్టర్డ్ అకౌంటెంట్లను నియమించారు. అలాగే ఈ ప్రక్రియలో అంతర్గత బ్యాంక్ సిబ్బంది, అధికారులు కూడా పాల్గొంటారు. ఈ ఆడిట్‌లో ఆదాయం, వ్యయంతో సహా ప్రతి రూపాయికి సంబంధించిన వివరమైన లెక్కల పరిశీలన ఉంటుంది. ఈ ఆర్థిక వివరాలు ట్రస్ట్‌కు సమర్పించిన తర్వాత సమావేశాల సమయంలో దాని నిర్వాహక సభ్యులు పరిశీలిస్తారు. రామ్ లల్లా 'ప్రాణ ప్రతిష్ఠ' జరిగినప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు 15 కోట్లకు పైగా ప్రజలు దర్శించుకున్నారు. ట్రస్ట్‌కు మొత్తం రూ. 500 కోట్లకు పైగా విరాళాలు అందాయి. ఇందులో సుమారు రూ. 150 కోట్లు విరాళాల హుండీల ద్వారా రాగా మిగిలిన రూ. 350 కోట్లు ఆన్‌లైన్ మాధ్యమాలు, కౌంటర్ల ద్వారా సమకూరాయి. ఈ నిధులను ఆలయ నిర్వహణ, సేవా కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రాజెక్టుల కోసం వినియోగిస్తామని ట్రస్ట్ పేర్కొంది. కాగా, అయోధ్యలోని భారీ రామమందిర 'ప్రాణ ప్రతిష్ఠ' 2024 జనవరి 22న జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పనిచేయాలి జిల్లా కలెక్టర్.





**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 09:** జిల్లాలో ఎరువుల లభ్యత, వ్యవసాయ ప్రణాళికల అమలు పై వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ హెచ్చరించారు. ఎరువుల అంశం పై ఇప్పటి వరకు ప్రత్యేక సమావేశం నిర్వహించకపోవడం, క్షేత్రస్థాయి వెరిఫికేషన్ నివేదికలు సమర్పించడంలో జాప్యం చేయడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల సరఫరా, పంపిణీ ప్రక్రియలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. లక్ష్యాల సాధనలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, అందుబాటులో ఉన్న సిబ్బందిని పూర్తి స్థాయిలో వినియోగించి పనులను వేగవంతం చేయాలని చెప్పారు. ఎరువుల సరఫరాలో శాఖల మధ్య సమన్వయం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. విశాఖపట్నం నుంచి మునగపాక, కసింకోట వంటి మండలాలకు ఎరువులు చేరిన వెంటనే సంబంధిత అధికారులు తమ పరిధి లోని సహకార సంఘాలు, గోదాములు, ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు తమ పర్యటన ప్రణాళికలను తహశీల్దార్లు, ఎంపీడీవోలు, సీఎస్కే సిబ్బందికి ముందుగానే తెలియజేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లోపిస్తే సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, డి ఆర్ ఓ, వై.సత్యనారాయణ రావు, జిల్లా స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా లో మొబైల్ ఫోన్ల రికవరీ మేళా







**రూ.1.65 కోట్ల విలువైన 808 మొబైల్స్ బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ.**

**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 09:** అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 12 వ విడత మొబైల్ రికవరీ మేళా అత్యంత ఘనంగా నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా రికవరీ చేసిన సుమారు రూ.1.65 కోట్ల విలువైన ఆపిల్, శాంసంగ్, వివో, రెడ్మి వంటి వివిధ ప్రముఖ కంపెనీలకు చెందిన 808 మొబైల్ ఫోన్లను వాటి అసలు యజమానులకు అందజేశారు.

అనకాపల్లి జిల్లా చరిత్ర లోనే ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం ఇదే ప్రథమం.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ?సాధారణ ప్రజలకు మొబైల్ అనేది కేవలం ఒక వస్తువు కాదు, వారి జీవితకాల జ్ఞాపకాలు, వ్యక్తిగత సమాచారం అందులోనే ఉంటాయి. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్లు పోయినట్లు వస్తున్న ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించాం. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ప్రత్యేక సెల్ (ఐటీ కోర్) ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ చేయడం వల్లే ఈ అద్భుత మైన ఫలితం సాధ్యమైంది. ఎంతో వ్యయప్రయాసలకోర్చి, సాంకేతిక పరిజ్ఞానంతో ఇతర రాష్ట్రాల నుండి కూడా ఫోన్లను రికవరీ చేసిన పోలీసు సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందించి, ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులను ఎస్పి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన్ రావు, ఎస్బీ డిఎస్పి శ్రీ జీ.ఆర్.ఆర్.మోహన్, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ కె.సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్లు బాలసూర్యా రావు, శ్రీనివాసరావు, లక్ష్మీ, సేనం రమేష్, పిల్లా రమేష్, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, ఐటీ విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా, డిఏపి సరఫరా పైన శిక్షణా కార్యక్రమం



**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 09:** అనకాపల్లి మండల పరిషత్ కార్యాలయంలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి, డీలర్లకు, పిఎసిఎస్ డీలర్లకు, ఏపీఎఐఎంఎస్ యాప్, ఐఎఫ్ఎంఎస్ అనుసంధా నించి రైతులకు వారు వేసిన పంటలకు సరిపడా యూరియా, డిఏపి సరఫరా పైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి ఏం ఆశా దేవి మాట్లాడుతూ.. ఏపీఎఐఎంఎస్, ఐఎఫ్ఎంఎస్ యాప్ గురించి ఆర్ఎస్కే సిబ్బందికి డీలర్లకు, పలు సూచనలు ఇచ్చారు, రైతు తీసుకున్న యూరియా బస్తాకి ఏపీఎఐఎంఎస్ యాప్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రతి ఆర్ఎస్కే సిబ్బంది, డీలర్లు, పిఎసిఎస్ డీలర్లు, భూమున్న పతి రైతుకును జియో మ్యాపింగ్ చేయాలని తెలిపారు. కౌలు రైతులకు కూడా ఏపీ ఏఐఎంఎస్ ద్వారా రైతులకు ఇవ్వడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. యూరియా ప్రభుత్వ ధరకు అమ్మాలని తెలిపారు. యూరియా పత్తి పిఎసిఎస్, ఆర్ఎస్కే, డీలర్, షాపులో అందుబాటులో ఉండాలని తెలిపారు. పతి ఆర్ఎస్కే సిబ్బంది రైతు సేవ కేంద్రం ద్వారా రైతులు షెడ్యూల్ తయారు చేయాలని తెలిపారు. ఆర్ ఎస్ కే సిబ్బందికు, డీలర్ దగ్గరకు రైతు వచ్చి బస్తాలు తీసుకుంటే ఏపీఎఐఎంఎస్ ఎన్ని యూరియా బస్టాండ్ తీసుకున్నాడు కనిపిస్తుందని తెలిపారు. అదే విధంగా ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం ద్వారా రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మట్టి నమూనాల సేకరణ ప్రాముఖ్యత, నేల పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, జీవ ఎరువులు, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువుల ఉపయోగాల గురించి వివరించారు. అలాగే అధికంగా యూరియా వాడటం వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వ వ్యవసాయ పథకాలు వాతావరణ మార్పులకు అనుగుణ మైన వ్యవసాయ పద్ధతుల గురించి సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ధనలక్ష్మి, అనకాపల్లి డివిజన్ వ్యవసాయ అధికారులు రంగాచారి, సత్యనారాయణ, స్వప్న, రమాదేవి, జోష్ణ, ఆత్మ ఏటీఎం రామకృష్ణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, డీలర్లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకుని పని చేయాలి మంత్రి సవిత

**గోరంట్ల, పెన్ సత్తా, జూన్ 09:**మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అవగాహన కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం ఈ నెల 15 వ తేదీ నుంచి ప్రారంభం కానుందని, క్షేత్రస్థాయిలో ప్రతి నాయకుడు, కార్యకర్త అప్రమత్తంగా ఉండి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. బీఎల్ఏలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే పరిస్థితులు, ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీల పరిశీలన, డ్రాఫ్ట్ ఓటరు జాబితా పరిశీలన, అభ్యంతరాల నమోదు తదితర అంశాల పై సమావేశంలో సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతి 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం సాధారణ ప్రక్రియ అని, 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుతం ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. జూలై 14 వ తేదీ లోపు రెండు దఫాలుగా ఓట్ల మ్యాపింగ్ జరుగుతుందని, అనంతరం జూలై 15 నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఇంటింటి ప్రచారం చేపట్టాల్సి ఉంటుందని వివరించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోయే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనిచేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.





## విత్తన తయారీ స్టాల్ ను సందర్శించిన సుందరపు



**యలమంచిలి, పెన్ సత్తా, జూన్ 09:** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం -- రైతు సాధికార సంస్థ ఆధ్వర్యం లోని విత్తన తయారీ స్టాల్ ను నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా విత్తన పెల్లటైజేషన్ ప్రక్రియ పై అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. చిన్న, తేలికగా ఉండే విత్తనాలను మట్టి, జీవామృతం, వేపపొడి, ఇతర జీవపదార్థాలతో కలిపి చిన్న గుండ్రని గుళికలుగా తయారు చేయడాన్ని విత్తన పెల్లటైజేషన్ అంటారు. ఈ గుళికలను (పిల్లెట్స్) ఎండలో ఆరబెట్టి విత్తనాలుగా ఉపయోగించడం వల్ల విత్తనాల మొలక శాతం పెరగడంతో పాటు సాగు సులభతరం అవుతుందని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు అందుబాటు లోకి తీసుకువస్తున్న ఈ విధానాలు వ్యవసాయ వ్యయాలను తగ్గించడంతో పాటు దిగుబడులను మెరుగు పరచడంలో దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అనుసరించి సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మొహరం పండుగ సందర్భంగా సూచనలు పాటించాలి.

- మొహరం సందర్భంగా చెట్లు నరకకుండా చూడాలి.
- శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్.



**సత్యసాయి, పెన్ సత్తా, జూన్ 09:**

మొహరం పండుగ సందర్భంగా ప్రజలు పలు సూచనలు పాటించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో సూచించారు. మొహరం పండుగ సందర్భంగా చెట్లు నరకకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశాలు జారీ చేశారు.

మొక్కలను, చెట్లును, వృక్షములను కాపాడు కోవడం మన బాధ్యత. చెట్ల వల్ల మనం పీల్చే ప్రాణవాయువు ఆక్సిజన్ అందిస్తాయి. వీటిని కాపాడటం అంటే మన ఉనికి మనం కాపాడుకావడమే.

చెట్లు గాలి లోని కార్బండయోక్సైడ్, విషవాయువులను పీల్చుకొని గాలిని శుద్ధి చేస్తాయి. చెట్లు సమృద్ధిగా ఉన్న చోట వర్షాలు సకాలంలో పడతాయి.

ఇవి మేఘాలను ఆకర్షించి భూమిని చల్ల బరుస్తాయి, భూతాపం పెరగకుండా చెట్లు అడ్డుకుంటాయి, ఇవి భూమి పై ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుతాయన్నారు. ఫలాలు, ఆహారం, పండ్లు, పూలు, గింజలు, కాయగూరలు వంటి ఆహారాన్ని చెట్లు ప్రసాదిస్తాయి అన్నారు. చెట్లు పక్షులకు, జంతువులకు, కీటకాలకు అవసాలుగా, నివాసాలుగా పనిచేస్తాయన్నారు. చెట్లు లేకపోతే ఎన్నో జీవరాసులు అంతరించి పోతాయి. ఇది చివరకు పర్యావరణ చక్రం దెబ్బ తినడానికి దారితీస్తుందని, ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మన్నని ఆపదల నుండి కాపాడుతుందన్నారు. మన సంప్రాదయ వేప, రావి, జువ్వి, మర్రి, జమ్మి, వృక్షలను నరకడం వల్ల రాబోయే 20-30 సంవత్సరములు పర్యవారణ దుష్ప్రభావాలను ఎదుర్కోవలసి వస్తుంది. గ్రామాల పొలిమేరలలో పెరిగిన సర్కార్ జాలి (కంప చెట్లు) మొద్దులను (వేరు మండలం) తీసి అగ్ని గుండములో వేయాలి. మొహరం పండుగ సందర్భంగా చెట్లు నరకకుండా చూడాలి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా మొహరం జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అటవీ అధికారులు, ఎండోమెంట్ అధికారులు, ఇతర శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి. చెట్లు నరకకుండా అవగాహన కల్పించాలి అని కలెక్టర్ తెలిపారు.

## ఎన్ఆర్ఈజీఎస్ పనుల దగ్గర మజ్జిగ పంపిణీ లో దొడ్డి






**మునగపాక, పెన్ సత్తా, జూన్ 09**: మండలం లోని వాడ్రాపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మల్ల రాజేష్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల దగ్గరికి వెళ్లి అక్కడ మహిళలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి శివాజీ, సాలపు మురళీధర్, సూరిశెట్టి రాము, గుబ్బల సత్యనారాయణ, గణేష్, కూటమి నాయకులు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## ముగిసిన జ్ఞాన ప్రకాష్ శిక్షణా తరగతులు

* తరగతులను పరిశీలించిన యలమంచిలి డివిజన్ జిల్లా ఉపవిద్యాశాఖాధికారి పెన్నాడ అప్పారావు



**నక్కపల్లి, పెన్ సత్తా,జూన్ 09 :**ఈనెల 4వ తేదీ నుండి ఒకటి,రెండు తరగతులకు బోధిస్తున్న ఉపాధ్యాయులకు స్థానిక హైస్కూల్ లో నిర్వహిస్తున్న జ్ఞానప్రకాష్ శిక్షణాతరగతులు మంగళవారం తో ముగిశాయి. కోర్స్ కో ఆర్డినేటర్ వి.బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ తరగతులను స్థానిక మండల విద్యాశాఖాధికారులు కే.నరేష్, రుత్తల నాగన్న దొర లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. శిక్షణా తరగతులు ముగింపు సందర్భంగా యలమంచిలి డివిజన్ జిల్లా ఉప విద్యాశాఖాధికారి సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలను అందించారు. ఈ ఆరు రోజుల పాటు తరగతులలో నేర్చుకున్న అంశాలను ఒక్కొక్కరినీ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డివైఈవో పి.అప్పారావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి 3 నుండి 9 సంవత్సరాల వయస్సుగల పిల్లలలో ప్రాధమిక అక్షరాస్యత సంఖ్యాజ్ఞానాన్ని సాధించడం దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. శిక్షణ తరగతులలో నేర్చుకున్న అంశాలు విద్యార్థులలో ప్రతిబింబించాలన్నారు.ఈ విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి ప్రతీ బిడ్డకు చదవడం,రాయడం,ప్రాధమిక గణిత నైపుణ్యాలు వచ్చేలా చూడాలని ,ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేస్తే ఆశించిన ఫలితాలను సాధిస్తామన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం నుండే పిల్లలు చిన్నచిన్న పదాలను చదవగలగడం,అర్ధం చేసుకోవడం, కనీసం నిముషానికి 60 పదాలను అనర్ఘళంగా చదవడం నేర్పాలన్నారు. ముఖ్యంగా పాఠశాలలో చిన్నారులకు ఆనందదాయకమైన వాతావరణంలో ఆట పాటలతో ఆసక్తిదాయకమైన బోధన చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. సమగ్రశిక్షా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ తరగతులు సద్వినియోగం చేసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చున్నారు.ప్రాధమిక స్థాయిలో అభ్యసన ఫలితాలు సాధనకు ఇది దోహదపడుతుందన్నారు. విద్యుత్ సౌకర్యంతో పాటు, ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన భోజన ఏర్పాట్లను చూసి ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. తరగతుల కో ఆర్డినేటర్ వి.బాలాజీతోపాటు స్థానిక మండల విద్యాశాఖాధికారులు నరేష్,నాగన్నదొర,స్థానిక హెచ్.ఎమ్.పతివాడ విజయ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కీ రిసోర్స్ పర్సన్ నర్సుపల్లి మోహనరావు, నక్కపల్లి,పాయకరావుపేట,రాయవరం మండలాల్లో ఒకటి,రెండు తరగతులు బోధించే 106 మంది ఉపాధ్యాయులు, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, సి.ఆర్.పీలు. దేవి,జ్యోతి,అప్పారావు,శేఖర్,గంగేశ్వరరావు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిసోర్స్ పర్సన్ లకు ఘన సత్కారం



**నక్కపల్లి, పెన్ సత్తా,జూన్ 09:**ప్రాధమిక పాఠశాలల ఉపాధ్యాయులకు జ్ఞానప్రకాష్ శిక్షణా తరగతులలో శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్ లకు ఘన సత్కారం లభించింది. జ్ఞాన ప్రకాష్ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగియడంతో వివిధ మండలాల నుండి వచ్చి శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్ లను స్థానిక మండలవిద్యాశాఖాధికారులు కే.నరేష్, ఆర్.నాగన్నదొర , కోర్స్ కో ఆర్డినేటర్ వి.బాలాజీ లు ఘనంగా సత్కరించారు. సమగ్రశిక్షా విశాఖపట్నం నుండి వచ్చిన జ్ఞాపికలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు.వీరిలో స్టేట్ రిసోర్స్ పర్సన్ నర్సుపల్లి మోహనరావు తోపాటు తొమ్మిది మంది రిసోర్స్ పర్సన్ లను వేదమంత్రోచ్చారణల నడుమ ఘనంగా సత్కరించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాల అనుగుణంగా పాఠశాలల్లో విద్యార్థులకు బోధించాలన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలి

**ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద వైసీపీ శ్రేణులు ఆందోళన**

**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 09:** గత నెల రోజులుగా మండలంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలంటూ వైయస్సార్సీపి నాయకులు ఆందోళన చేపట్టారు. మంగళవారం వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలో పలు గ్రామాల నుండి వైసిపి నాయకులు స్థానిక ఆర్ డబ్ల్యు ఎస్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో ఉన్న అన్ని గ్రామములలో గత నెల రోజులుగా త్రాగునీరు లేక చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొన్ని గ్రామాలలో రెండు కిలోమీటర్లు దూరం వెళ్లి మంచినీరు తెచ్చుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మండువేసవిలో తాగునీరు లేక ప్రజలు అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తాగునీటి ఎద్దడి పై అధికారులకు ఎన్నో సార్లు విన్నవించుకోవడం జరిగినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆర్ డబ్ల్యూ యస్ కార్యాలయం వద్ద



నక్కపల్లి కొత్తపేట మహిళలు మండల నాయకులు కలిసి ఆర్ డబ్ల్యూ యస్ జె ఈ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో వైస్ ఎంపీపీ లో వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు గొర్ల గోవిందరావు, కొప్పిశెట్టి హరిబాబు, వీసం రాజు, తల్లా భార్గవ్ తదితరులు ఉన్నారు.

## హుండీల చోరీ కేసు ఛేదించిన నక్కపల్లి పోలీసులకు ఘన సత్కారం



**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 09:** కలియుగ దైవం ఉపమాక శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లో హుండీ చోరి కేసు చేదించిన నక్కపల్లి పోలీసులను కూటమి నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించారు. చోరీ జరిగిన 5 రోజుల్లోనే కేసు ను చేదించి స్వామి వారి ఆభరణాలు, నగదు ను రికవరీ చేసిన నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి, సబ్ ఇన్స్పెక్టర్ సన్నిబాబు, అడిషనల్ సబ్ ఇన్స్పెక్టర్ సాహిబా అంజూమ్ లను ఉపమాక కూటమి నాయకులు, స్వామివారి భక్తులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నక్కపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ తక్కువ సమయం లో స్వామి వారికి సంబందించిన 18 లక్షల రూపాయలు విలువైన ఆభరణాలు నగదును చేదించిన పోలీసు సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి శ్రీను, కోరుకొండ వరహాలరావు, యలమంచిలి రమణబాబు, జోగిరాజు,చంద్రరావు,గొర్ల రవి, కొంకిపూడి దొరబాబు,అయినవిల్లి నాగేశ్వరరావు,తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు,పాము గణేష్,సుంకర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దండ పురంలో ఘనంగా వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 09:** మండలంలో ఉద్దండ పురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ నాల్గవ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా స్వామి వారి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్థానికలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు తలలు వచ్చి స్వామివారి దర్శించుకున్నారు. వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు వద్దండపురం తాజా మాజీ సర్పంచ్ పొడకట్ల వెంకటేశ్వరరావు, పాపారావు, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు,పార్టీ అధ్యక్షులు గొర్ల గోవిందరావు, తల్లా భార్గవ్ స్థానిక నాయకులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## ఆయిల్ ఫామ్ నర్సరీలో అవకతవకలపై రైతుల ఆగ్రహం

**(మహబూబాబాద్ జిల్లా పెన్ సత్తా,జూన్ 09**రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తూ రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న నేపథ్యంలో, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం హరిపిరాల గ్రామ శివారులోని నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆయిల్ ఫామ్ నర్సరీలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.

ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకానికి ఉపయోగించే మట్టిని అడవి మల్లంపల్లి ప్రాంతం నుంచి నాణ్యమైన ఎర్రమట్టిని తీసుకురావాల్సి ఉండగా, కాంట్రాక్టర్ మాత్రం తక్కువ ఖర్చుతో సమీప ప్రాంతాల నుంచి నాసిరకమైన మట్టిని తరలించి వినియోగిస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. దీనివల్ల మొక్కల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతోందని వారు చెబుతున్నారు.

అంతేకాకుండా నాణ్యతలేని ఆయిల్ ఫామ్ గింజలు, నకిలీ వర్మీ కంపోస్ట్, నాసిరకం కవర్లు, నిర్వహణలో లోపాలు, కార్మికుల శ్రమ దోపిడీ వంటి అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. నర్సరీలో ప్రతి అంశంలోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆయిల్ ఫామ్ మొక్కలను మొదటి దశలో నాలుగు నెలలు మాత్రమే నెట్ షెడ్‌లో ఉంచాల్సి ఉండగా, ఏడు నెలలుగా అదే షెడ్‌లో ఉంచి రైతులకు నష్టం కలిగిస్తున్నారని రైతులు పేర్కొన్నారు. అలాగే ప్రతి రెండు సంవత్సరాలకు మార్చాల్సిన నెట్ షెడ్లను ఐదు సంవత్సరాలుగా మార్చకుండా కొనసాగిస్తున్నారని ఆరోపించారు.



ఈ వ్యవహారంపై స్పందించిన తొర్రూరు మండల బీఆర్ఎస్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఆయిల్ ఫామ్ నర్సరీ పేరుతో కొందరు కాంట్రాక్టర్లు రైతుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. మట్టిలో లోపం, గింజల్లో లోపం, కవర్లలో లోపం, వర్మీ కంపోస్ట్‌లో లోపం, నిర్వహణలో లోపం ఇలా చూస్తే నర్సరీలో ప్రతిదీ రైతులను మోసం చేసే విధంగానే ఉందని ఆయన ఆరోపించారు.

సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నర్సరీలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

అయితే రైతులు, బీఆర్ఎస్ నాయకులు చేసిన ఈ ఆరోపణలపై నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ అధికారికి తొర్రూరు మండలం మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ ఫోన్ లో ఆయిల్ ఫామ్ జిఎంను సంప్రదించగా పొంతన లేని సమాధానాలు ఇస్తున్నట్టు తెలిపారు.

# ఎక్కడికో ఎందుకు దండగ - ప్రభుత్వ బడి మన ఊరిలో ఉండగ

పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కుసంగీ గ్రామంలో వినూత్న ప్రచారం



పెన్ సత్తా, టేక్మాల్ జూన్ 09) మెదక్ జిల్లా టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలనే దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న ప్రచారం నిర్వహించారు. బడిబాట పోస్టర్ టీ షర్ట్స్ ధరించి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ బడి ఈడు పిల్లలు బడిలో చేరాలని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని వారి పాఠశాలల్లో నిర్వహిస్తున్న పాఠ్య సహ పాఠ్య కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రచారం చేస్తూ తమ పిల్లలను కుసంగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.శంకర్, రమేష్ గౌడ్, మల్లేష్ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వికేసీమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: రజాక్



భద్రాద్రి కొత్తగూడెం పెన్ సత్తా,జూన్ 09 :వీకేసీమ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ వీకేసీమ్ ఫిట్ కమిటీ సభ్యులు కలిసి సమస్యలు పరిష్కరించాలి అని తెలిపారు.మ్యాన్ పవర్, స్పేర్స్ టూల్స్, న్యూ మెషినరీ, సన్డేస్, రెయిన్ కోట్, వాటర్ కాన్స్, క్యాంటీన్ సదుపాయాలు,
ఆఫ్ లోడింగ్ సమస్యల మీద డిమాండ్ చేయటం జరిగినది దీనికి సంబంధించిన విషయం మీద ప్రాజెక్ట్ ఆఫీసర్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపు కుమార స్వామి, విప్లవ కుమార్, సకినాల సమ్మయ్యా, బిచ్చ, తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు డిమాండ్




భద్రాద్రి కొత్తగూడెం పెన్ సత్తా,జూన్ 09 :జిల్లాలోని పిహెచ్సీలలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం ల మూడు నెలల పెండింగ్ జీతాలను విడుదల చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు డిమాండ్ చేశారు.
జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ పిపి యూనిట్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం లను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి ఏఎన్ఎం లకు రావలసిన జీతాలు విడుదల చేయక ఏఎన్ఎంలు కుటుంబ పోషణకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అరకొర జీవితంలోనే వారి యూనిఫారాలు కూడా కొనుక్కోమని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వమే ఏఎన్ఎం లకు యూనిఫాం అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు పని భద్రత లేదని వారికి పీఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యం కూడా సక్రమంగా అమలు కావట్లేదని ఆరోపించారు. అధికారులు వీరితో చాకిరి చేయించుకోవడమే తప్ప వారి జీతాల కోసం వారి భద్రత కోసం ఏమాత్రం పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. మూడు నెలలుగా జీతాలు రాకపోయినా పట్టించుకోని జిల్లా అధికారులు పనిచేయాలంటూ ఏఎన్ఎంలపై తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తున్నారని దీని వలన ఏఎన్ఎంలు మానసిక ఇబ్బందులకు కూడా గురవుతున్నారని ఆరోపించారు. జిల్లాలోని పిహెచ్సీలలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేసి వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంతో పాటు యూనిఫామ్ అలవెన్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వం పట్టించుకోకపోతే భవిష్యత్తులో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి,సోనియా, అనిత శ్రీ,సమ్మక్క,భవాని, జ్యోతి పాల్గొన్నారు.

# ప్రధాన ఆలయాలలో చేనేత శాలువాలు అందించాలని మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం



వరంగల్ పెన్ సత్తా,జూన్ 09రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో భక్తులకు చేనేతతో తయారు చేసిన శాలువాలే అందించాలని మంత్రి కొండా సురేఖను కలిసి వినతిపత్రం సమర్పించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ చేనేత కళాకారుడు గజం అంజయ్య
ప్రస్తుతం అనేక దేవాలయాల్లో కృత్రిమ నూలుతో మరమగ్గాలతో, మిల్లుల్లో తయారైన శాలువాలు వినియోగిస్తున్నారని మంత్రికి వివరించిన అంజయ్య
గజం అంజయ్య సూచనలను సానుకూలంగా స్వీకరించిన మంత్రి కొండా సురేఖ
ఈ దిశగా గజం అంజయ్య చేస్తున్న కృషిని ప్రశంసించిన మంత్రి
పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సంప్రదాయాల సంరక్షణలో చేనేత కార్మికుల పాత్ర అమూల్యమని ప్రశంస
ఆలయాల్లో చేనేత వస్త్రాల వినియోగం దిశగా ప్రభుత్వం పరిశీలిస్తుందని హామీ
చేనేత రంగ పురోగతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా
రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు ఆశీర్వచనంగా చేనేత రంగం ద్వారా తయారు చేసిన శాలువాలను మాత్రమే అందించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ చేనేత కళాకారుడు గజం అంజయ్య అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ ని కోరారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ ని ఈ రోజు జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చేనేతకారులు స్వచ్ఛమైన నూలుతో తయారైన శాలువాతో మంత్రిగారిని సత్కరించారు.
యాదాద్రి, భద్రాచలం, బాసర, వేములవాడ తదితర ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సేవల్లో పాల్గొనే భక్తులకు అందించే శాలువాలు ప్రస్తుతం పెద్దమొత్తంలో మరమగ్గాలు, మిల్లుల్లో కృత్రిమ నూలుతో తయారవుతున్నాయని ఆయన మంత్రి సురేఖ కి వివరించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా దేవాలయాల్లో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధిస్తున్న పరిస్థితుల్లో సింథటిక్ నూలుతో తయారైన శాలువాల వినియోగాన్ని కొనసాగించడం సముచితం కాదని తన అభిప్రాయాన్ని మంత్రి సురేఖ కి విన్నవించారు.
ఈ కార్యక్రమంలో చేనేత రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.
పవిత్రమైన దేవాలయాల్లో భక్తులకు అందించే శాలువాలు స్వచ్ఛమైన పత్తి లేదా పట్టు చేనేత వస్త్రాలతో తయారైతే వాటికి మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువ చేకూరుతుందని అంజయ్య మంత్రి సురేఖ కి తెలిపారు. అదే సమయంలో ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది చేనేత కార్మికులకు స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు తెలంగాణ చేనేత సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు. అందువల్ల రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో చేనేతతో తయారైన పవిత్ర శాలువాల వినియోగాన్ని ప్రోత్సహించేలా ప్రభుత్వం తగిన విధాన నిర్ణయం తీసుకోవాలని అంజయ్య మంత్రిగారికి విజ్ఞప్తి చేశారు.
గజం అంజయ్య చేసిన సూచనలు, ప్రతిపాదనలను మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్వీకరించారు. ఈ దిశగా కృషి చేస్తున్న గజం అంజయ్యను మంత్రి సురేఖ అభినందించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సంప్రదాయాల సంరక్షణలో చేనేత కార్మికులు పోషిస్తున్న పాత్ర అమూల్యమైనదని ఆమె కొనియాడారు. ఆలయాల్లో చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయ పరిరక్షణతో పాటు చేనేత కార్మికుల జీవనోపాధికి ఊతం లభిస్తుందని అన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యాసాధ్యాలను పరిశీలించి చేనేత రంగానికి మద్దతుగా తగిన చర్యలు చేపడతామని గజం అంజయ్యకు హామీ ఇచ్చారు. చేనేత రంగ పురోగతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రత్యేక అలంకరణ



వరంగల్ సిటీ బ్యూరో. పెన్ సత్తా,జూన్ 09 వరంగల్ జిల్లా గీసుగొండ మండల పరిధిలోని ఊకల్ హవేలీలోని సుప్రసిద్ధ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని మంగళవారం మూల. నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రధాన ఆలయ అర్చకులు సముద్రాల సుదర్శన చార్యులు ప్రత్యేకంగా స్వామి వారిని అలంకరించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు అభిషేకాలు నిర్వహించారు . వరంగల్ డి ఎల్ పి ఓ వేదవతి దంపతులు రూ. 30 వేల విలువ గల మృదంగ వాయిద్యాన్ని ఆలయానికి బహుకరించారు ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఆశీర్వదించారు ఆలయ పూజారి శ్రీ హర్ష చైర్మన్ తిమ్మాపురం రాజేశ్వరరావు గ్రామ సర్పంచ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికిఆహ్వానం



వరంగల్ పెన్ సత్తా,జూన్ 09గీసుగొండ మండలం పోతారాజుపల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం: 'కుడా' చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఆహ్వానం
గ్రేటర్ వరంగల్ పరిధిలోని గీసుగొండ మండలం పోతారాజుపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీ భక్త ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీ గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, నవగ్రహ సాహిత్య ధ్వజస్తంభ మరియు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి రావాల్సిందిగా కుడా చైర్మన్, హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని హనుమకొండలోని చైర్మన్ నివాసంలో ఆలయ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, ఈ నెల 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబోయే విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు.ద

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు



మహబూబాబాద్ జిల్లా బయ్యారం పెన్ సత్తా,జూన్ 09.బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు,బయ్యారం ఎస్ఐ ప్రశాంత్ బాబు సంయుక్తంగా బయ్యారం మండల కేంద్రంలోని అగ్రో రైతు సేవా కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తనాల నిల్వలు,విక్రయ రికార్డులు,లైసెన్సులు సంబంధిత పత్రాలను పరిశీలించి ధృవీకరించారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నకిలీ,నాణ్యతలేని విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ,పోలీస్ శాఖ సంయుక్తంగా నిరంతర పర్యవేక్షణ కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా బయ్యారం మండల రైతులకు సూచిస్తూ, లైసెన్సు లేని వ్యక్తులు లేదా రాత్రిపూట గ్రామాల్లో తిరుగుతూ లూజు విత్తనాలు అమ్మే వ్యక్తుల నుండి విత్తనాలు కొనుగోలు చేయవద్దని,తప్పనిసరిగా లైసెన్సు కలిగిన విత్తన విక్రయదారుల వద్ద నుండే నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని కోరారు.
అదేవిధంగా విత్తనాలు కొనుగోలు చేసిన తరువాత కొనుగోలు బిల్లు మరియు ఖాళీ విత్తన ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు.భవిష్యత్తులో ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు తలెత్తిన సందర్భంలో ఈ పత్రాలు ఉపయోగపడతాయన్నారు.
రైతులు తొందర పడి ఇప్పుడే విత్తనాలు వేసుకోవద్దు.తగినంత వర్షాలు,పదును వచ్చాకే విత్తనాలను విత్తుకోవాలని రైతులకు సూచించారు.

# మూఢనమ్మకాలు డయల్ 100 తదితర అంశాలపై కళాజాత ప్రదర్శన.



మహబూబాబాద్ జిల్లా బయ్యారం: పెన్ సత్తా,జూన్ 09బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో జిల్లా ఎస్పి శబరిష ఆదేశానుసరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత ప్రదర్శన కార్యక్రమంలో మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేదింపులు, డయల్ 100 తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బయ్యారం ఎస్ఐ ప్రశాంత్ బాబు మాట్లాడుతూ సైబర్ నేరాలు,ఈవీజింగ్, గంజాయి,ఆన్లైన్ గేమింగ్, సీసీకెమెరాల ప్రాధాన్యత,వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మహిళలు చిన్నారుల రక్షణ సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు.మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి సమాచారం ఇస్తే 5 వేలు పారితోషకం ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్,కళాజాత బృందం సభ్యులు వృథ్వీరాజ్,సతీష్, తిరుపతి,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం వస్తే సమాజాన్ని అణిచివేస్తున్న దుద్దిళ్ల శ్రీధర్..

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**ఫెర్టిలైజర్** : మూడు ఓట్లు ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు ఈ సమాజాన్ని అణిచివేస్తూ తొక్కిపెడుతూ ఎవరు మాట్లాడితే వాళ్లను జైలుపాలు చేస్తూ రాజ్యమేలుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకుడు, కమాన్‌పూర్ మార్కెట్ కమటి మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌ను మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్ట్ చేయడంతో రామగుండం సీపీ కార్యాలయం చేరుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. పదేండ్లు ప్రశాంతంగా ఉన్న మంథనిని అల్లకల్లోలం చేస్తున్నారని, ప్రతీ రోజు ఏదో ఒక విధ్వంసంతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌లో బండి రాజు అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలో అక్రమంగా పూదరి సత్యనారాయణగౌడ్‌ను అరెస్ట్ చేశారని, పూదరి అరెస్ట్ చెల్లదని ఇప్పటికే ఒకసారి జడ్జి చెప్పారని, ఈసారి కూడా జడ్జి పూదరి అరెస్ట్ చెల్లదని వెనక్కి పంపించారని, రామగుండం పోలీసులకు ఖాకీ దుస్తులు వేసుకునే నైతిక హక్కు లేదని, ఇప్పుడు పోలీసులు తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. హైదరాబాద్ వార్తలు

ఈనాడు మంథనిలో దుద్దిళ్ల శ్రీధర్ రాజ్యంగం, పోలీసుల రాజ్యం నడస్తుందని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నడుస్తలేదన్నారు. రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనికి వచ్చి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పట్టుకునే కర్ణాటక ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిందని, మంథనిలో రాజ్యాంగాన్ని వంచించి అవమానపర్చి చేతులో పట్టకున్నందుకు సిగ్గు పడాలన్నారు. గతంలో దుద్దిళ్ల శ్రీధర్, ఆయన జోకర్ తమ్ముడు కలిసి తనపై రౌడీషీట్ పెట్టించాడని, అయినా తాము వాళ్లను, వాళ్ల అడుగులకు మడుగులు ఒత్తిన పోలీసులను వదిలిపెట్టామని అన్నారు. కానీ పూదరి సత్యనారాయణను రాత్రి రెండు గంటలకు పట్టుకు వచ్చిన దుద్దిళ్ల శ్రీధర్, ఆయన తమ్ముడు హైదరాబాద్‌లో ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని, వాళ్లకు వత్తాసు పలుకుతున్న పోలీసులను వదిలిపెట్టమని హెచ్చరించారు. దుద్దిళ్ల రాజ్యాంగం ఎక్కువ రోజులు నడువదని, ఇంకా రెండున్నర ఏండ్లు మాత్రమేనని, ఆ తర్వాత ఇదే రోడ్డు మీద మీ భార్య, తల్లి కూడా ఇక్కడ ఏడ్చే రోజులను తీసుకువస్తమని హెచ్చరించారు. గౌడ్స్, కాపు వర్గాల్లో మా వాళ్లలో వాళ్లకే తగువులాటలు పెట్టించి హైదరాబాద్‌లో దుద్దిళ్ల శ్రీధర్ మంట కాగుతున్నాడని ఆరోపించారు.

రామగుండం పోలీసులను ఇప్పటికే హెచ్చరించినా మార్పు రావడం లేదని మండిపడ్డారు. ఇప్పటికే జైలుభరో కార్యక్రమం పెడుతామని చెప్పామని, జైలుభరో పెడితే మమ్మల్ని జైల్లో పెట్టడానికి మీ జైల్లు సరిపోవని ఆయన అన్నారు. ఐపీఎస్ అధికారి అంటే రాజ్యాంగాన్ని రక్షించే విధంగా పని చేయాలని, కానీ ఇక్కడ ఐపీఎస్ అధికారి ఉన్నా రాజ్యాంగం



అవమానపడుతుందంటే మీ యూనీఫాంకే అవమానం అని గమనించాలని, పూదరి సత్యనారాయణ అరెస్ట్ చెల్లదరి రెండోసారి కోర్టు జడ్జి వెనక్కి పంపించారని ఆయన గుర్తు చేశారు. ఆత్మహత్య చేసుకున్న బండి రాజు తమ్ముడు ఇచ్చిన స్టేట్ మెంట్, బాధిత కుటుంబానికి రూ.25లక్షలు ఇస్తమని రాజు మృతికి కారకుడైన వ్యక్తి బాండ్ పేపర్ రాసి ఇచ్చారని ఆయన వివరించారు. అయితే రాజు ఆత్మహత్యకు కాంగ్రెస్ పార్టీ నాయకుడే కారకుడు కావడంతో బాధిత కుటుంబానికి ఇచ్చే రూ.25లక్షలు ఇవ్వకుండా మోసం చేయడానికి, సదరు వ్యక్తిని కాపాడటానికి, దుద్దిళ్ల శ్రీధర్ కు వత్తాసు పలుకడానికి రాత్రికి రాత్రే పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేశారని, ఏ-1ను వదిలిపెట్టి పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఇంత దౌర్భాగ్యమా అని ప్రశ్నించారు. ఆనాడు ఇక్కడ పని చేసిన ఎస్ఐలు, సీఐలను జైలుకు పంపడానికి దుద్దిళ్ల శ్రీధర్ కుట్రలు చేస్తే తాను కాపాడినా వాళ్లకు ఆ విశ్వాసం కూడా లేకుండా పోయిందని వాపోయారు. ఈ విషయంలో మంథని సీఐ రాజు, ఏసీపీ రమేష్‌ను మిమ్మల్ని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. మరో రెండున్నర ఏండ్లలో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, పదేండ్లు తాము అధికారంలో ఉన్నప్పుడు పోలీసులతో కలిసి గొప్పగా సేవలు అందించామని ఓపిక పడుతుంటే అరాచకాలు చేస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆనాడు ఇక్కడ పని చేసిన పోలీసులు నిష్పక్షపాతంగా పని చేశారని, గంజాయి కుట్రకు ఇక్కడ సీపీగా ఉన్న దుగ్గల్ సహకరించడని దుద్దిళ్ల శ్రీధర్ హైదరాబాద్ పోలీసుల ఆశ్రయించిన విషయం గుర్తించాలన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ ఎప్పుడు అధికారంలో ఉంటే అప్పుడు పోలీసులను వాడుకుంటరని, రామగుండం సీపీ పరిధిలో పని చేసే వాళ్లతో అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఇప్పటికే కాటారం, భూపాలపల్లి జిల్లా, రామగుండం సీపీ పరిధిలోని పోలీసులు తమ కార్యకర్తలను కేసులతో అణిచివేయలేరని, దుద్దిళ్ల శ్రీధరో తామో తేల్చుకుటామన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా తనను తన భార్యను అంతం చేసే దాకా పోరాటం చేస్తూనే ఉంటమన్నారు. ఇప్పటికైనా పోలీసులు జాగ్రత్తగా ఉండాలని, రాజ్యాంగాన్ని అనుసరించి పని చేయాలని, ఖాకీ యూనీఫాం రక్షిస్తూ ప్రజలకు ఒక నమ్మకం కల్గించి గౌరవించేలా పని చేయాలని ఆయన హితవు పలికారు.

### బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడితే శంకరిగిరి మాన్యాలే...మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టే పోలీసులకు శంకరగిరి మాన్యాలు తప్పవని, జీవితంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్, నాయకులను,కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలు కన్నెర్ర జేస్తారని ఆయన అన్నారు. రామగుండం సీపీ పరిదిలోని సీఐలు, ఎస్సైలు కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్నట్లు అర్థం అవుతోందని అన్నారు. ఆనాడు పూదరి సత్యనారాయణగౌడ్ పై పెట్టిన కేసును జడ్జి రిజెక్ట్ చేశారంటే పోలీసులు అవమానపడాలని ఆయన అన్నారు. శ్రీధర్‌బాబు, మక్కాన్ సింగ్ చెప్పారని పని చేస్తే రాబోయే కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పని చేయాల్సి ఉంటుందని గమనించాన్నారు. రామగుండం సీపీ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ కార్యాలయలని బోర్డులు పెట్టే పరిస్థితి తీసుకురావద్దని, ఇక్కడి పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేసేలా సీపీ ఆదేశాలు జారీ చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నత్త నడకన భద్రాద్రి 'కొత్త వారధి' పనులు

-- అప్రోచ్, సైడ్బర్మ్ పనుల్లో నాణ్యత లేమి

-- పనుల పరిశీలనలో కొరవడిన అధికారుల పర్యవేక్షణ

-- గోదావరికి వరదొస్తే వారధి నిర్మాణ పనుల ఖర్చు వృథాయేనా?

-- నెల రోజులు కావస్తున్నా కొత్త వారధిపై జరగని రాకపోకలు

**బూర్గంపహాడ్** : పాత వంతెన శిథిలావస్థకు చేరడంతో పది కాలాల పాటు ఉండాలన్న లక్ష్యంతో సారపాక- భద్రాచలం మధ్యలో కోట్ల రూపాయలతో నిర్మించిన కొత్త వారధికి ఇటీవల అప్రోచ్ కుంగి ఊడిపోవడంతో రాకపోకలు నిలిపివేసిన సంగతి తెలిసిందే. అయితే నెల రోజులైనా ఈ అప్రోచ్ పనులతో పాటు సైడ్బర్మ్ పనులు నత్త నడకన సాగుతున్నాయని వాహనదారులు, భక్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం అన్ని అడ్డంకులను అధిగమించి వినియోగంలోకి వచ్చిన ఈ వంతెనకు ఇటీవల నెల రోజుల క్రితం అప్రోచ్ కుంగి రాత్రికి రాత్రే ఊడిపోవడంతో అధికారులు అప్రమత్తమై నూతన వంతెనపై రాకపోకలు నిలిపివేశారు. అయితే ఆనాటి నుంచి ఇప్పటివరకు ఆ పనులు ముమ్మరంగా చేపట్టకుండా నత్త నడకన సాగిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. చేస్తున్న మరమ్మతు పనుల్లో సైతం నాణ్యత పాటించడం లేదనే వాదనలూ భక్తులు, వాహనదారుల నుండి లేకపోలేదు. అప్రోచ్, సైడ్ బర్మ్ పనులకు వాడే మెటీరియల్ తో పాటు ఇతర సామగ్రిని నిబంధనలు పాటించకుండా నాణ్యత లేకుండా వాడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు వంతెన అప్రోచ్ పనులు జరుగుతుండడంతో కొత్త వారధి వైపు రాకపోకలు పూర్తిగా నిలిపివేసినప్పటికీ సరైన ప్రమాద సూచికలు రహదారిపై ఉంచకపోవడం, ఉంచినా రాత్రిళ్లు అవి అక్కడ లేకపోవడంతో భద్రాచలం వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలు నూతన వారధి ఉన్న వైపు వెళుండడం, ముందుకు వెళ్లాక మట్టి గుట్టలు కనిపించి ఆగి తిరిగి పక్క నుండి వెళ్తూ ప్రాణాలను రక్షించుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. తెలియని వాహనదారులు అటువైపు వెళితే పెద్ద ప్రమాదాలు సంభవించే అవకాశం లేకపోలేదు. రాత్రిళ్లు వాహనాలు అటువైపు వెళ్లకుండా ప్రమాద సూచికలు



పెట్టి పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

### కొరవడిన ఎన్‌హెచ్ అధికారుల పర్యవేక్షణ

భద్రాద్రి నూతన వంతెన అప్రోచ్ పనులు, సైడ్ బర్మ్ పనులను ఎన్హెచ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉండగా పనుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని పలువురు మండిపడుతున్నారు. పది కాలాల పాటు ఉండాల్సిన నూతన బ్రిడ్జి నిర్మాణ విషయంలో ఆది నుంచి సంబంధిత శాఖ అధికారులు ఇదే పద్ధతిని పాటిస్తున్నారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. పనుల పర్యవేక్షణ చేయని, పాటించని విషయంలో సాక్షాత్తు రాష్ట్ర మంత్రి సంబంధిత అధికారులపై ఆగ్రహం సైతం వ్యక్తం చేశారు. ఆ సంఘటన జరిగిన కొన్ని నెలలకే వంతెన అప్రోచ్ కుంగిపోవడం... నెలరోజులైనా పనులు ముందుకు సాగకపోవడంపై ఇటు వాహనదారులు, అటు రామయ్య దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.

### వరదస్తే నిధులు నీళ్లపాలేనా?

ప్రతి ఏడాది గోదావరి వరదలు జూన్, జూలై, ఆగస్టు నెలల్లో వస్తుంటాయి. భద్రాచలం-సారపాక నూతన వంతెన అప్రోచ్ కుంగిపోవడంతో నెల రోజులుగా మరమ్మతులు చేస్తున్నారు. అయితే పనులు నత్త నడకన సాగుతుండటంతో ఈ నెలాఖరు నుంచే వర్షాలు మొదలై ఎగువ ప్రాంతాల నుంచి గోదావరి వరదనీరు వచ్చి చేరితే అప్రోచ్ పనుల కోసం చేసిన లక్షల రూపాయల నిధులు నీళ్లపాలయ్యే అవకాశం లేకపోలేదని ఈ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. వరదలొస్తాయని తెలిసినా ఎన్హెచ్ అధికారులు గుత్తేదారులతో ఈ మరమ్మతు పనులు త్వరితగతిన చేపట్టకుండా జాప్యం చేయడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా కొత్త వారధిపై వాహన రాకపోకలు జరగకపోయినా హైమాస్ లైట్లు వెలుగులు ఉంటున్నాయని... పాత వారధిపై కొన్ని లైట్లు వెలగడంలేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. కొత్త వారధిపై లైట్లు వెలగకుండా చూసి పాత వారధిపై మరమ్మతులకు గురైన లైట్లు బాగుచేయిస్తే మంచిదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి అప్రోచ్ పనుల్లో నాణ్యత పాటించేలా గుత్తేదారులను పర్యవేక్షించాలని, సరైన మెటీరియల్ వాడేలా చూడాలని, త్వరలో నూతన వారధిపై రాకపోకలు సాగేలా చూడాలని వాహనదారులు, భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## కరాటే విద్యార్థినికి ఎమ్మెల్యే విజయరమణారావు అభినందన



**కాల్వశ్రీరాంపూర్** : కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రుషిగాని వినూత్న నేపాల్ రాజధాని ఖాట్మండులో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో అండర్-12 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. అంతర్జాతీయ వేదికపై రాణించి దేశానికి, పెద్దపల్లి నియోజకవర్గానికి పేరు తెచ్చిన కరాటే విద్యార్థిని వినూత్నను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంగళవారం కాల్వశ్రీరాంపూర్ లో ప్రత్యేకంగా అభినందించారు. వినూత్నను శాలువాతో సన్మానించి, భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ కనబరిచిన వినూత్న, ఆమె తల్లిదండ్రులను మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు.

### కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు రూ.66,07,656ల విలువ గల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాముడు, ఎంపీడీవో దివ్య సుదర్శన్ రావు, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఈ 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలి'



**ఇల్లెందు** : ఈనె ల 20వ తేదీన ఇల్లెందు కోర్టు పరిధిలో జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్‌ను జయప్రదం చెయ్యాలని జడ్జి స్వరూప కాటం కోరారు. మంగళవారం స్థానిక ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో సాయంత్రం ఇల్లెందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇల్లెందు కోర్టు పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లతో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జడ్జి స్వరూప కాటం ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ నెల 20న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా అందరూ ఎస్.హెచ్.ఓ.లు బాధ్యతగా సహకరించి రాజీ పడదగిన కేసులను ఇరువర్గాలను సమన్వయ పరిచి, ఆయా స్టేషన్లలో కౌన్సిలింగ్ నిర్వహించి, పెద్ద మొత్తంలో కేసులు రాజీపడే విధంగా కృషి చేసి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ రామకృష్ణ, కోర్టు పరిధిలోగల పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లు, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సు, యాష్ ట్యాంకర్.. ?ఇద్దరు డ్రైవర్లకు తీవ్రగాయాలు





**జూలూరుపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హైదరాబాద్ నుండి భద్రాచలం వెళ్తున్న భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట వైపు వెళ్తున్న యాష్ ట్యాంకర్ లారీ మాచినేనిపేట తండా సమీపంలోకి రాగానే అదుపుతప్పి ఎదురెదురుగా బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదం ధాటికి రెండు వాహనాల ముందు భాగాలు దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ ఆ సమయంలో బస్సులో ఉన్న 42 మంది ప్రయాణికులు ఎటువంటి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా బయటపడడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. హైదరాబాద్ వార్తలు కాగా ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఇల్లెందుకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ సాంబశివరావుతో పాటు, ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ధర్మాలపాడు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కోటయ్యకు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్ సహాయంతో క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోడ్డుపై ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ప్రమాదం జరిగిన తీరుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సంపాదకీయం

## ఓటరు హక్కుపై నీడ!

భారత ప్రజాస్వామ్యానికి వెన్నెముక ఎన్నికల వ్యవస్థ. ఆ వ్యవస్థకు ప్రాణాధారం ఓటర్ల జాబితా. ప్రతి పౌరుడికీ తన ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన అధికారం. కానీ 2025లో బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర పునర్విచారణ సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) -ఆ పవిత్రతను ప్రశ్నార్థకం చేసింది. లక్షలాది ఓటర్లను జాబితా నుంచి తొలగించిన ప్రక్రియను సుప్రీంకోర్టు మే 27, 2026న సమర్థించింది. 124 పేజీల తీర్పు ద్వారా పిటిషనర్లు లేవనెత్తిన ఏ ఒక్క అభ్యంతరాన్నీ పరిగణనలోకి తీసుకోకుండా, ఎన్నికల సంఘం వాదనలన్నింటినీ ఆమోదించడం.. ఇది కేవలం బీహార్‌కు మాత్రమే పరిమితమైన విషయం కాదు. ఇది యావత్ భారతదేశంలో పౌరుల ఓటు హక్కును, ప్రజాస్వామ్య మనుగడను ప్రభావితం చేసే దూరగామి పరిణామం. న్యాయవ్యవస్థ, రాజ్యాంగ సంస్థలు, మరియు శాసనావకాశాల మధ్య నెలకొన్న సమతౌల్యతపై తీవ్రమైన సందేహాలను ఈ తీర్పు రేకెత్తిస్తోంది. ఒక రాజ్యాంగ సంస్థ తన అధికార హద్దులు దాటినప్పుడు, న్యాయవ్యవస్థ దానిని సమర్థిస్తే ప్రజాస్వామ్య మూలస్తంభాలు కదిలిపోతున్నాయని అర్థమవుతుంది.

రాజ్యాంగంలోని 325వ అధికరణం స్పష్టంగా చెప్పింది -ప్రతి నియోజకవర్గానికి ఒకే సాధారణ ఓటర్ల జాబితా ఉండాలని, మతం, జాతి, కులం, లింగ భేదాలతో నిమిత్తం లేకుండా ఏ పౌరుడికీ ఆ జాబితాలో చేర్చుకోవడానికి అర్హత కోల్పోరాదని. 326వ అధికరణం వయోజన ఓటు హక్కును ప్రాథమిక హక్కుగా నిర్ధారించింది. 1950నాటి ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 21 ఓటర్ల జాబితా తయారీ మరియు పునర్విచారణకు విధివిధానాలు నిర్దేశించింది. ఆ చట్టం సెక్షన్ 21(2) ప్రకారం సాధారణ ఎన్నికలకు ముందు సారాంశ పునర్విచారణ లేదా సమగ్ర పునర్విచారణ సాధ్యమవుతుంది. అయితే 1960నాటి నిబంధనల ప్రకారం ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో, అంటే తక్కువ వ్యవధి మాత్రమే ఉన్నప్పుడు, సారాంశ పునర్విచారణ మాత్రమే నిర్వహించాలని నిర్దేశించబడింది. ఇక సెక్షన్ 21(3) ప్రత్యేక పరిస్థితులలో ఒక నియోజకవర్గంలో లేదా దాని భాగంలో మాత్రమే ప్రత్యేక పునర్విచారణకు అవకాశం కల్పిస్తుంది. కానీ ఎన్నికల సంఘం బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం కొన్ని నెలలముందు, మొత్తం రాష్ట్రం అంతటా సర్.. అంటే ప్రత్యేక మరియు సమగ్ర రెండూ కలిపిన పునర్విచారణను చేపట్టింది. ఇది చట్టబద్ధతకు విరుద్ధం. "ఏదైనా నియోజకవర్గం" అంటే "అన్ని నియోజకవర్గాలు" అని కోర్టు వ్యాఖ్యానించింది. కానీ "ఒక నియోజకవర్గం లేదా దాని భాగం" అన్న వాక్యంలో చివరి పదాలు స్పష్టంగా ఒకే నియోజకవర్గాన్ని ఉద్దేశిస్తున్నాయి. ఆ సందర్భాన్ని విస్మరించి, మొత్తం రాష్ట్రానికి వర్తింపజేయడం చట్ట వ్యాఖ్యానంలో అసహజమైన ఒరవడిని సృష్టిస్తుంది. బీహార్‌తో పాటు తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌వంటి రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఇదే మార్గాన్ని అనుసరించింది. చట్టం అనుమతించే సారాంశ పునర్విచారణకు బదులు, సర్ విధానాన్ని అమలు చేసి లక్షలాది ఓటర్ల పేర్లు తొలగించింది. ఈ మొత్తం ప్రక్రియ పరిమితమైన సమయం, అసంపూర్తి పరిష్కార విధానాలు, నష్టపోయిన ఓటర్లకు సమర్థమైన న్యాయం లభించకపోవడం.. ప్రజాస్వామ్య ప్రక్రియలో అన్యాయమైన జోక్యంగా పరిగణించాల్సి ఉంటుంది. ఒక్కసారి ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగిపోతే, దాన్ని తిరిగి చేర్పించుకోవడానికి సామాన్య పౌరులు పడే కష్టాలు అపారమైనవి. ఆ వేదన అనుభవించిన వారికే అర్థమవుతుంది.

ఈ తీర్పు నుండి ఉత్పన్నమయ్యే అత్యంత ప్రమాదకరమైన అంశం.. పౌరసత్వ నిర్ణయాధికారం ఎన్నికల సంఘానికి దఖలుపడటం. పౌరసత్వ నిర్ధారణ, అందుకు అవసరమైన పత్రాల నిర్ణయం.. ఇవి రాజ్యాంగపరంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని విషయాలు. ఎన్నికల సంఘం పాత్ర ఆ పత్రాలను ధృవీకరించడం మాత్రమే. కానీ సర్ సందర్భంగా ఎన్నికల సంఘం స్వయంగా పత్రాల జాబితాను నిర్ణయించి ఓటర్లను సమర్పించమని కోరింది. ఇది హోంమంత్రిత్వ శాఖ అధికార పరిధిలోకి ఎన్నికల సంఘం అడుగుపెట్టడమే. ఇంత కీలకమైన వ్యవహారంలో సుప్రీంకోర్టు హోం మంత్రిత్వ శాఖను జోక్యం చేసుకోమని కూడా కోరలేదు. దానికి సంబంధించిన అఫిడవిట్ అడగలేదు. తీర్పులో కోర్టు పౌరసత్వ నిర్ణయంపై ఎన్నికల సంఘం అధికారాన్ని ధృవీకరించింది. అదే సమయంలో పౌరసత్వ విషయంలో వివాదాస్పద కేసులను హోం మంత్రిత్వ శాఖకు అప్పగించింది. అంటే లక్షలాది భారత పౌరులు తమ జీవితకాలంలో ఎన్నడూ ఓటు వేయలేకపోవచ్చు. ఇప్పుడు పౌరసత్వ సమస్యతో పోరాడాల్సి వస్తుంది. ఓటు హక్కు కోల్పోవడం మాత్రమే కాదు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ సేవలు, గుర్తింపు పత్రాలువంటి అన్నింటికీ అంతరాయం కలుగుతుంది. నిరుపేద కుటుంబాల నుంచి వచ్చినవారికి, వలస కార్మికులకు, మారుమూల గ్రామాలలో నివసించే వారికి అవసరమైన పత్రాలు సేకరించడం అసాధ్యంగా మారుతుంది. పత్రాలు లేవన్న ఒకే ఒక్క కారణంతో దశాబ్దాలుగా ఓటు వేస్తూ వచ్చిన భారతీయుడు అకస్మాత్తుగా "పౌరుడు కాదు" అన్న స్థితిలో నిలబడటం.. ఇది ప్రజాస్వామ్యానికి తీరని అవమానం! అంతేకాక, సుప్రీంకోర్టు తీర్పు గతంలో ఎన్నికల సంఘం నిర్వహించిన ఓటర్ల జాబితా తయారీలో "సంచిత లోపాలు" మరియు "నిర్మాణాత్మక లోటుపాట్లు" ఉన్నాయని వ్యాఖ్యానించింది. స్వాతంత్ర్యానంతరం దేశంలో నిరంతరంగా ప్రశంసలందుకుంటూ వచ్చిన ఒక రాజ్యాంగ సంస్థ పనితీరును ఇంత తీవ్రంగా విమర్శించడం.. సర్‌ని సమర్థించడానికి అవసరమైంది అని అనిపించినా, ఆ సంస్థ శ్రేయస్సు, విశ్వసనీయతకు హాని చేసే అవకాశముంది. ప్రజాస్వామ్యం బలంగా నిలబడాలంటే ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా, పారదర్శకంగా పనిచేయాలి. ఆ సంస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే.. దాని చర్యలు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలి, రాజకీయ అవసరాలకు అనుగుణంగా కాదు! సర్ తీర్పు ఆ విశ్వాసాన్ని పటిష్ఠం చేసిందా? బలహీనపర్చిందా? అన్నది చరిత్ర నిర్ణయిస్తుంది. ఓటరు జాబితా అనేది కేవలం పేర్ల సమాహారం కాదు.. అది ప్రజాస్వామ్యపు స్పందన. ఆ జాబితాలో పేరు చెరిపివేయడం ఒక పౌరుడిని ప్రజాస్వామ్య ప్రక్రియ నుండే తొలగించడం. అందుకే ఈ తీర్పు కేవలం న్యాయపరమైన చర్చ మాత్రమే కాదు.. ఇది ప్రతి భారత పౌరుడికీ సంబంధించిన ప్రజాస్వామ్య సంక్షోభం!



## ఎదుగుదల.. ఒక్కరోజులో రాదు!

జీవితమనే పరుగు పందెంలో అందరికీ ఒకే స్టార్టింగ్ పిస్టల్ మోగినా, అందరూ ఒకే సమయంలో గమ్యం చేరుకోరు. కొందరు ముందుగా పరిగెడతారు, కొందరు నెమ్మదిగా నడుస్తారు, కొందరు మధ్యలో ఆగి మళ్లీ లేస్తారు. అయినా మనం చేసే పొరపాటు ఒక్కటే -పక్కన పరిగెడుతున్న వారితో మనల్ని మనం పోల్చుకుని, మన సొంత అడుగులను అనుమానించడం!

వెదురు మొక్క నాటిన తర్వాత మొదటి నాలుగు సంవత్సరాలు నేలపైన కనీసం అంగుళమైనా పెరగదు. కానీ ఐదో ఏట ఏకంగా 27 మీటర్లు ఎదుగుతుంది! ఎందుకంటే అది భూమిలోపల వేళ్ళు పరుచుకుంటూ పునాది వేసుకుంటుంది. మనిషి ఎదుగుదల కూడా ఇంతే. కెఎఫ్‌సీ వ్యవస్థాపకుడు కల్నల్ శాండర్స్ 62 ఏళ్ళకు వ్యాపారం ప్రారంభించారు. చర్చిల్ 62కే ప్రధానమంత్రి అయ్యారు. ఆలస్యంగా విరిసిన పువ్వు సువాసన తక్కువేమీ కాదు! ప్రతి ఒక్కరి జీవిత గమనం వేర్వేరు సమయాల్లో జరుగుతుంది. ఎవరి వేగం వారిదేనని నమ్మాలి. పుట్టినప్పటినుంచి మనం ఒక అదృశ్య పరీక్షలో ఉంటాం. తల్లిదండ్రులకు మెప్పు, సమాజానికి మెప్పు, సోషల్ మీడియాకు మెప్పు. ఈ మెప్పు వ్యాపారంలో మన అసలు ముఖాన్నే మర్చిపోతాం. కృత్రిమమైన ప్రదర్శన ఒక బండ రాయి లాంటిది. మోయడానికి భారంగా ఉంటుంది, దించడానికి భయంగా ఉంటుంది. సహజమైన సరళత అందులో ఎంతో శక్తివంతమైనది. మీరు మీలా ఉండటమే మీ అసలైన పరిచయం.

ప్రపంచంలో అత్యంత కష్టమైన పని మనలా మనం ఉండటం! మన పరిమితులను, మన నిశ్శబ్దాన్ని, మన సందేహాలను ఎలాంటి అపరాధ భావన లేకుండా అంగీకరించడం మహా సాహసం. "నేను ఇంట్రోవర్ట్‌ని" అని సిగ్గుపడాల్సిన అవసరం లేదు. "నాకు ఇంకా చాలా నేర్చుకోవాలి" అని బాధపడాల్సిన అవసరం లేదు. లోపాలతో సహా మిమ్మల్ని మీరు ప్రేమించడమే నిజమైన స్వీయ గుర్తింపు. దీనికి ఎంతో నిబద్ధత, ధైర్యం అవసరం. ఇది చెప్పడానికి సులభం, జీవించడానికి మాత్రం మహా సాహసం కావాలి.

సోషల్ మీడియాలో అందరూ హైలైట్ రీల్ చూపిస్తారు. విజయాలు, పండుగలు, ప్రయాణాలు. వెనుక ఉన్న కన్నీళ్ళు కనిపించవు. మనం మాత్రం మన బ్లూపర్స్ రీల్‌ను వారి హైలైట్ రీల్‌తో పోల్చుకుని నిరాశపడతాం. ఇది ఎంత అన్యాయమైన పోలిక! ఒకరి జీవిత నేపథ్యం, అవకాశాలు, సవాళ్ళు అన్నీ భిన్నంగా ఉంటాయి. పక్కవారి టైమ్‌లైన్‌తో మన జీవితాన్ని కొలవడం సహేతుకం కాదు! నిన్నటి మీకంటే ఈరోజు మీరు కొంచెమైనా మెరుగైతే చాలు. అదే నిజమైన పురోగతి!

సృజనాత్మకతకు స్వేచ్ఛ కావాలి

1929లో వర్జీనియా వుల్ఫ్ "ఎ రూమ్ ఆఫ్ వన్స్ ఓన్"లో రాశారు -ఒక మహిళకు రాయాలంటే తనకంటూ ఒక గది కావాలి, సొంత ఆదాయం కావాలి అని. ఇది కేవలం స్త్రీవాద వాదన మాత్రమే కాదు.. ప్రతి సృజనాత్మక వ్యక్తికీ వర్తించే శాశ్వత సత్యం. మీ కళ వికసించాలంటే, మీ ఆలోచనలు పూయాలంటే ఇతరుల అభిప్రాయాల భయం నుండి, సమాజపు అంచనాల ఒత్తిడి నుండి విముక్తి కావాలి. ఆత్మవిశ్వాసం అంటే "నేను అందరికంటే గొప్పవాడిని" అని కాదు.. "నా సృజనకు ప్రపంచం ముందు నిలబడే హక్కుంది" అని నమ్మడం. జీవితమనే ప్రయాణంలో మీరు ఏ స్టేషన్‌లో ఉన్నారనేది కాదు ముఖ్యం. మీరు మీ సొంత రైలులో ప్రయాణిస్తున్నారా అనేది ముఖ్యం! పోలికలు వదలండి, మెప్పు వ్యాపారం మానండి, మీ వేగంలో నడవండి. ఎదుగుదల ఒక్కరోజులో రాదు, కానీ ప్రతిరోజూ మీలో ఒక విత్తనం మొలకెత్తుతుంది -ఆ మొలకను నమ్మండి. అదే మీ జీవన వేదం!

# నికోబార్ నిజాలు చెప్పండి!?


భారత సముద్ర వ్యూహానికి కొత్త అధ్యాయం రాయాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం.. పెద్ద నికోబార్ ద్వీపాన్ని అంతర్జాతీయ వాణిజ్య కూడలిగా మార్చాలని సంకల్పించింది. 2.91 లక్షల కోట్ల రూపాయల భారీ ప్రాజెక్టు, మూడు దశల్లో 2047 వరకు సాగే నిర్మాణం, పది లక్షల చెట్ల నరికివేత, శోంపెన్ ఆదివాసీల జీవన్మరణ సమస్య -ఇవన్నీ ఒకే నిర్ణయం చుట్టూ చుట్టుకుపోయాయి. అభివృద్ధి అవసరమే. కానీ ఏ అభివృద్ధి, ఎవరి కోసం, ఎంత మూల్యానికి అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ముందుకు సాగడం -నికోబార్ అడవులకే కాదు, భారత ప్రజాస్వామ్యానికీ అపచారం!



భారతదేశ భద్రతా వ్యూహం పేరిట చేపట్టిన పెద్ద నికోబార్ ద్వీపం అభివృద్ధి ప్రాజెక్టు ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చకు దారితీస్తోంది. 2.91 లక్షల కోట్ల రూపాయలకు చేరిన ఈ ప్రాజెక్టు -గలాతియా బే వద్ద అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్టు, అంతర్జాతీయ విమానాశ్రయం, విద్యుత్ కేంద్రం, పట్టణ నిర్మాణం.. జాతీయ భద్రతకు అవసరమని చెప్పి ముందుకు నెట్టబడుతోంది. కానీ ఆగస్టు 2024లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (ప్రజా పెట్టుబడి మండలి) పోర్టుకు "వ్యూహాత్మక లక్ష్యాలు లేవు" అని నిర్మొహమాటంగా తేల్చిచెప్పింది. అప్పుడు మాత్రమే రక్షణ మంత్రిత్వ శాఖ "వ్యూహాత్మక ప్రాజెక్టు" అన్న ముద్ర వేసింది. అంటే జాతీయ భద్రత అన్న సమర్థన ప్రాజెక్టు పుట్టినప్పటిది కాదు. ఆర్థిక విమర్శలు ముందుకొచ్చాక అతుకుపెట్టిన సాకు మాత్రమే! పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య అప్రైజల్ కమిటీ ప్రాజెక్టుకు అనుమతి ఇస్తూనే, పన్నెండు వేల రెండు వందల ముప్పై కోట్ల రూపాయల సాధ్యత లోటు నిధిని తిరస్కరించింది. పోర్టుల మంత్రిత్వ శాఖ తన సొంత బడ్జెట్ నుండే నిధులు సమకూర్చుకోవాలని చెప్పింది. జాతీయ భద్రతకు అనివార్యమని చెప్పబడిన ఒక ప్రాజెక్టుకు ఇటువంటి మందలింపు అసాధారణమైనది. వాణిజ్యపరంగా నిలబడలేని, సైనికపరంగా అవసరమని నిరూపించలేని ఈ ప్రాజెక్టు -అసలు ఎవరి కోసం, ఎందుకు నిర్మిస్తున్నారన్న ప్రశ్నకు ఇంకా సమాధానం లేదు. 2025నుంచి 2047 వరకు మూడు దశల్లో అమలు చేయాలని నిర్ణయించిన ఈ ప్రాజెక్టు మొత్తం 166 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించనుంది. దశాబ్దాలపాటు సాగే ఈ నిర్మాణంలో పర్యావరణ పరిరక్షణ నిజంగా పాటించబడుతుందా? అన్న సందేహం సహేతుకమైనదే. పారదర్శకత లేకుండా "జాతీయ భద్రత" అన్న మాటను డాలుగా వాడుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.

అండమాన్ నికోబార్ దీవుల సమూహపు దక్షిణపు కొన (పెద్ద నికోబార్ ద్వీపం) ప్రకృతి అద్భుతాల నిలయం. ఉష్ణమండల అరణ్యాలు, అరుదైన పగడపు దిబ్బలు, అపురూపమైన జీవవైవిధ్యం.. ఇవన్నీ ఈ ద్వీపాన్ని ప్రత్యేకంగా నిలిపే సంపదలు. ఈ ప్రాజెక్టు అమలు జరిగితే 130 చదరపు కిలోమీటర్లకు పైగా ప్రాచీన ఉష్ణమండల అటవీ భూమి మళ్ళించబడుతుంది. దాదాపు పది లక్షల చెట్లు నరికివేతకు గురవుతాయి. లెదర్‌బ్యాక్ తాబేళ్ళు గుడ్లు పెట్టే సముద్రతీర ప్రాంతాలు ధ్వంసమవుతాయి. నికోబార్ మెగాపోడ్ -ఈ ద్వీపానికే ప్రత్యేకమైన అరుదైన పక్షి జాతి మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. విషాదకరమైన విషయమేమిటంటే, జనవరి 2021లో పర్యావరణ మంత్రిత్వ శాఖ గలాతియా బేను దేశంలోనే అతిపెద్ద లెదర్‌బ్యాక్ తాబేళ్ళ గూడుకట్టే ప్రాంతంగా గుర్తించింది. కానీ ఒకవారం తర్వాతే ప్రాజెక్టు కోసం ఆ అభయారణ్యాన్ని రద్దు చేసింది. ఈ ద్వీపాన్ని అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు ఇప్పటికీ హెచ్చరిస్తున్నారు.. ఒకసారి నష్టపోతే ఇది తిరిగి పునరుద్ధరించలేని విధ్వంసమని! వేరేచోట చెట్లు నాటడం వల్ల ఇక్కడ నరికివేసే అడవిని భర్తీ చేయలేమని స్పష్టంగా చెప్తున్నారు. పర్యావరణ నష్టంతోపాటు మరో తీవ్రమైన ఆందోళన -ఆ ద్వీపంలో తరతరాలుగా జీవిస్తున్న ఆదివాసీ సమాజాల హక్కుల హననం. శోంపెన్ గిరిజనులు గలాతియా నదీ పరీవాహక ప్రాంతంలో నివసించే సంచార తెగ. ప్రాజెక్టు అమలయ్యే ప్రాంతమే వారి జీవనాధారమైన అడవి. గిరిజన సంఘాలు తెలిపిన అభ్యంతరాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పూర్తి సమాచారం అందించకుండా వారి అనుమతి తీసుకోవడం జరిగిందని, 2004 సునామీ తర్వాత వారికి ఇచ్చిన పునరావాస హామీలను ఈ ప్రాజెక్టు పేరిట పక్కన పెట్టడం జరుగుతోందని వాపోతున్నారు. మరింత ఆందోళనకరమైన అంశమేమిటంటే.. ముప్పై సంవత్సరాల కాలంలో దాదాపు నాలుగు లక్షలమంది కొత్త వలసదారులు ద్వీపానికి వస్తారని అంచనా. ఇది ప్రస్తుత జనాభాతో పోలిస్తే నాలుగు వేల శాతం పెరుగుదల. ఇటువంటి భారీ జనాభా ప్రవాహం ఈ ద్వీప పర్యావరణ సమతౌల్యాన్ని శాశ్వతంగా దెబ్బతీస్తుంది. వారి విమర్శ అభివృద్ధికి వ్యతిరేకత కాదు -ఆ ద్వీపం తట్టుకోలేని స్థాయిలో, రహస్యంగా, సరైన క్రమం పాటించకుండా అమలు జరుగుతున్న ఈ ప్రాజెక్టు విధానానికి వ్యతిరేకత.

ఈ ప్రాజెక్టులో స్పష్టత లేనిది ఒక్క అంశంలో కాదు. ఆర్థిక లెక్కల్లో, వ్యూహాత్మక సమర్థనలో, పర్యావరణ అనుమతుల్లో, ఆదివాసీ సమ్మతిలో -అన్ని స్థాయిలలో పారదర్శకత కొరవడింది. అధికార సంఘం నివేదిక ఇంకా బహిర్గతం చేయలేదు. ఇది జాతీయ ఖజానాపై వేలాది కోట్ల రూపాయల భారం మోపే ప్రాజెక్టు. అందుకయ్యే ఖర్చు పూర్తిగా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. వాణిజ్య లాభాలు ఆర్జించలేని, సైనిక అవసరాన్ని నిరూపించని ఈ ప్రాజెక్టు -జాతీయ ఆర్థిక వ్యవస్థపై శాశ్వత భారంగా మారే ప్రమాదముంది. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు డెబ్బై రెండు వేల రెండు వందల ఇరవై కోట్ల రూపాయల విలువైన ముప్పై ఏళ్ళ పరిరక్షణ కార్యక్రమం ప్రతిపాదించింది నిజమే. కానీ అదే సమయంలో పదివేల సంవత్సరాల క్రితం పాతిన ఆదిమ అరణ్యాలను నాశనం చేస్తోంది. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అభివృద్ధి పేరిట జరుగుతోంది. లెదర్‌బ్యాక్ తాబేళ్ళు అంతరించిపోతే, నికోబార్ మెగాపోడ్ భూమిపై లేకుండా పోతే -ఆ లోటు భర్తీ చేసే శక్తి ఏ ప్రభుత్వానికీ లేదు. అందుకే ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే పూర్తి సమాచారాన్ని బహిర్గతం చేయాలి. అధిక అధికార సంఘం నివేదికను పూర్తిగా ప్రచురించాలి. ప్రజాధనంపై నిజమైన భారాన్ని లెక్కకట్టి చెప్పాలి. అందుకు ప్రతిగా కలిగే పర్యావరణ నష్టాన్ని నిజాయితీగా అంచనా వేయాలి. జాతీయ భద్రత అన్న మాట నిజమైన వ్యూహాత్మక అవసరానికి వాడాల్సినది. జవాబుదారీతనాన్ని తప్పించుకోవడానికి కవచంగా వాడుకోకూడదు. ఈ స్థాయి ప్రాజెక్టు దేశానికి కనీసం ఇంత చేయాల్సిన బాధ్యత ఉంది. నిజాలు చెప్పడం, లెక్కలు చూపడం, ప్రజల అనుమతి తీసుకోవడం. అదే నిజమైన జాతీయ సేవ!! ▪



చీపురుపుల్లను పుటుక్కున విరిపేయొచ్చు. అదే చీపురు కట్టను విరపాలంటే? ఒక్క వెంట్రుకను పుటుక్కున తెంపేయొచ్చు. అదే.. జడను తెంపాలంటే? అదీ సమూహంలోని శక్తి. ఒంటరిగా సాధించలేని వాటిని బృందంగా సాధించవచ్చు అని చెప్పడానికే ఇదంతా. బృందం తక్కువ సమయంలో ఎక్కువ పని చేయగలుగుతుందని మాత్రమే అనుకుంటే పొరపాటు. జట్టుగా ఉండటంవల్ల పని పరిమాణమే కాదు.. నాణ్యతా పెరుగుతుంది. మీ బృందం విషయంలో అలా జరగడం లేదంటే.. ఏదో లోపం ఉన్నట్టే లెక్క. దాన్ని గుర్తించి సరిదిద్దుకోండి.

-మహాదేవ

వింతల్లో వింతలు

## మొరాకన్ గోడ!



చైనా గ్రేట్ వాల్ పేరు విన్నారు కదా. కానీ ప్రపంచంలోనే అతి పెద్ద నిరంతర మైన్‌ఫీల్డ్ గురించి విన్నారా? పశ్చిమ సహారాలో మొరాకో నిర్మించిన ఈ "బర్మ్" గోడ ఏకంగా 2,700 కిలోమీటర్ల పొడవు! దానికింద దాచిన మైన్‌లు దాదాపు 70 లక్షలు. అడుగేస్తే పేలుడే! 1975లో స్పెయిన్ వెళ్ళిపోగానే మొరాకో ఈ భూమిని గుప్పెట్లో పెట్టుకుంది. స్వాతంత్ర్యం కోసం పోరాడిన సహ్రావి ప్రజలు దీన్ని "సిగ్గుల గోడ" అంటున్నారు. 1991 నుండి యూఎన్ సీజ్‌ఫైర్ నడుస్తున్నా, మైన్‌ల బాధితులు మాత్రం ఇంకా పడుతూనే ఉన్నారు!

# ఆస్ట్రేలియాపై బంగ్లాదేశ్ సంచలన విజయం

ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియాకు పసికూన బంగ్లాదేశ్ ఊహించని షాకిచ్చింది. స్వదేశంలో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా ఇవాళ (జూన్ 9) జరిగిన తొలి మ్యాచ్‌లో 86 పరుగుల తేడాతో సంచలన విజయం (డక్‌వర్త్ లూయిస్) సాధించింది. తద్వారా సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. 36 ఏళ్ల చరిత్రలో బంగ్లాదేశ్ ఆస్ట్రేలియాపై వన్డేల్లో విజయం సాధించడం ఇది రెండోసారి మాత్రమే. 2005లో కార్డిఫ్‌లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారి బంగ్లా జట్టు ఆసీస్‌కు షాకిచ్చింది. ఢాకాలోని షేర్-ఏ-బంగ్లా స్టేడియం వేదికగా జరిగిన తాజా మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్.. ఆరో నంబర్ ఆటగాడు మొసద్దెక్ హొస్సేన్ (86 నాటౌట్) సంచలన ఇన్నింగ్స్ ఆడటంతో నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో తంజిద్ హసన్ తమీమ్ (54), నజ్ముల్ హొస్సేన్ షాంటో (67) కూడా అర్ధ సెంచరీలతో రాణించారు. తౌహిద్ హృదోయ్ (31), తస్కిన్ అహ్మద్ (20) ఓ మోస్తరు స్కోర్లతో పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఇల్లిస్ (10-1-38-3) అద్భుతంగా బౌలింగ్ చేయగా.. లియామ్ స్కాట్, మ్యాట్ రెన్షా తలో 2 వికెట్లతో పర్వాలేదనిపించారు. బార్ట్‌లెట్‌కు ఓ వికెట్ దక్కింది. లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. కామెరూన్ గ్రీన్ (52) ఒక్కడే అర్ధశతకంతో పోరాడగా.. మిగతా బ్యాటర్లు నిరాశపరిచారు. బంగ్లాదేశ్ పేసర్ నహీద్ రాణా (10-1-41-4) దెబ్బకు కంగారూలు కంగారు పడిపోయారు. బ్యాటింగ్‌లో సత్తా చాటిన మొసద్దెక్ (10-1-37-2) బౌలింగ్‌లోనూ చెలరేగడంతో ఆస్ట్రేలియా 42.2 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం? అంతరాయం కలిగించడంతో డీఎల్ఎస్ పద్ధతిలో బంగ్లాదేశ్‌ను విజేతగా ప్రకటించారు. బంగ్లా బౌలర్లలో ముస్తాఫిజుర్ (5.2-0-24-2), తస్కిన్ (5-0-28-1) కూడా రాణించారు.



# నైట్‌క్లబ్ వివాదం.. స్టోక్స్ కెరీర్‌కు ఎండ్ కార్డ్..?

ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ భవిష్యత్తుపై సంచలన ప్రచారం జరుగుతోంది. తాజాగా న్యూజిలాండ్‌పై లార్డ్స్ టెస్టులో ఘన విజయం సాధించిన తర్వాత స్టోక్స్, సహచర ఆటగాడు గస్ అట్కిన్సన్ జట్టు నిబంధనలను ఉల్లంఘించి అర్ధరాత్రి కర్ఫ్యూ సమయంలో ఓ నైట్‌క్లబ్‌లో ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్కడ వారు ఫుల్లుగా తాగి ఓ రగ్బీ ఆటగాడిపై దాడి చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ వివాదం తర్వాత స్టోక్స్ తన కెరీర్‌కు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. 'ది క్రికెటర్' సీనియర్ జర్నలిస్ట్ జార్జ్ దోబెల్ ప్రకారం.. అతడు స్వచ్ఛందంగా కెప్టెన్సీ నుంచి తప్పుకోవడంతో పాటు రిటైర్మెంట్ కూడా ప్రకటించవచ్చు. అయితే దీనిపై అధికారిక ప్రకటన లేదు. ఇదిలా ఉంటే, నైట్‌క్లబ్ ఘటనలో స్టోక్స్, అట్కిన్సన్ ఎవరిపై దాడికి పాల్పడలేదని జుజదీ వర్గాలు చెబుతున్నాయి. అయినప్పటికీ కర్ఫ్యూ నిబంధనలు ఉల్లంఘించినందుకు వారిపై చర్యలు తప్పకపోవచ్చు. స్టోక్స్‌కు ఇలాంటి సంఘటనలు కొత్తేమీ కాదు. గతంలోనూ పీకల దాకా తాగి రచ్చ చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. గతేడాది నవంబర్‌లో ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల కెప్టెన్ హ్యారీ బ్రూక్ కూడా ఇలాగే నైట్‌క్లబ్ వివాదంలో చిక్కుకున్నాడు. న్యూజిలాండ్‌తో వన్డే మ్యాచ్‌కు ముందు వెల్లింగ్టన్‌లోని ఓ నైట్‌క్లబ్‌కు వెళ్లిన బ్రూక్, అక్కడ బౌన్సర్‌తో వాగ్వాదానికి దిగాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఇంగ్లండ్ భవిష్యత్తు ఆశాకిరణం జేకబ్ బెథెల్‌తో కలిసి సదరు బౌన్సర్‌పై దాడి చేశాడు. అయితే దాడి పెద్దది కాకపోవడంతో ఈసీబీ వారిద్దరిని మందలింపుతో సరిపెట్టింది.



## స్పోర్ట్స్

### గైక్వాడ్ సూపర్ సెంచరీ.. ఉత్కంఠ పోరులో టీమిండియా గెలుపు




శ్రీలంకలో జరుగుతున్న ఏ-జట్ల ముక్కోణపు టోర్నీలో టీమిండియా బోణీ కొట్టింది. దంబుల్లా వేదికగా శ్రీలంక-ఏతో ఇవాళ (జూన్ 9) జరిగిన మ్యాచ్‌లో 8 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. రుతురాజ్ గైక్వాడ్ (101) సూపర్ సెంచరీతో, కెప్టెన్ తిలక్ వర్మ (60) బాధ్యతాయుతమైన అర్ధ సెంచరీతో రాణించడంతో నిర్ణీత 50 ఓ?వర్లలో 6 వికెట్ల నష్టానికి 277 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ఆఖర్లో ఆయుశ్ బదోని (24), సూర్యాంశ్ షేడ్గే (26 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌లతో అలరించారు. మిగతా ఆటగాళ్లలో ప్రియాంశ్ ఆర్య 32, ప్రభ్‌సిమ్రన్ సింగ్ 2, అనుకూల్ రాయ్ 1 (నాటౌట్) పరుగు చేయగా.. ఐపీఎల్ 2026 తర్వాత భారీ అంచనాల నడుమ బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ 14 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు.

లంక బౌలర్లలో మొహమ్మద్ షిరాజ్ 2 వికెట్లు తీయగా.. కరుణరత్నే, సంకేత్, వనుజ సహాన్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 278 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక, సాహన్ అరచ్చిగే (74), నిరోషన్ డిక్వెల్లా (47), సమరవిక్రమ (46) రాణించడంతో ఓ దశలో (262/6) గెలుపు దిశగా దూసుకెళ్లింది. అయితే చివరి రెండు ఓవర్లలో (7 పరుగుల వ్యవధిలో) కేవలం 10 పరుగులు అవసరమైన సమయంలో శ్రీలంక వరుసగా నాలుగు వికెట్లు కోల్పోయి 269 పరుగులకే ఆలౌటై, ఓటమిపాలైంది. అర్షద్ ఖాన్, ఆయుష్ బదోని, అనుకూల్ రాయ్, విప్రాజ్ నిగమ్ తలో రెండు వికెట్లు తీయగా, అన్షుల్ కంబోజ్ ఓ వికెట్ పడగొట్టింది. జూన్ 11న జరిగే తదుపరి మ్యాచ్‌లో భారత్-ఏ, ఆఫ్ఘనిస్తాన్-ఏ తలపడనున్నాయి.

## కృతి శెట్టి: బేబీ పింక్‌లో బాడీ - గ్లామ్ ఫోటోషూట్ & రైజింగ్ ఫిల్మ్ కెరీర్



# KGF, సలార్‌కు పూర్తి భిన్నంగా డ్రాగన్.. ప్రశాంత్ నీల్ ప్లాన్ షాకింగ్‌గా ఉందే!



యంగ్ టైగర్ ఎన్టీఆర్, స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా సినిమా డ్రాగన్‌పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే యాక్షన్ లవర్స్ దృష్టిని ఆకర్షించిన ఈ ప్రాజెక్ట్ గురించి తాజాగా బయటకు వస్తున్న వివరాలు అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో ప్రశాంత్ నీల్ తనకు అలవాటైన డార్క్ టోన్‌ను పక్కనపెట్టి ఓ విభిన్నమైన విజువల్ ప్రపంచాన్ని సృష్టిస్తున్నారనే వార్తలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఇప్పటివరకు కేజీఎఫ్, సలార్ వంటి సినిమాల్లో బ్లాక్ అండ్ గ్రే షేడ్స్‌తో మాస్ యాక్షన్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లిన ప్రశాంత్ నీల్, ఈసారి డ్రాగన్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను పూర్తిగా కలర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.సినిమా కథలో ఫ్లాష్‌బ్యాక్ భాగమే కీలకమని, అదే మొత్తం కథనానికి ఎమోషనల్ బేస్‌గా నిలుస్తుందని సమాచారం. ముఖ్యంగా ఎన్టీఆర్ పాత్రకు సంబంధించిన గతాన్ని, అతని వ్యక్తిత్వాన్ని మలిచిన సంఘటనలను ఈ ఎపిసోడ్‌లో చూపించనున్నారట. అందుకే విజువల్‌గా కూడా దానిని ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నారని తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ సినిమాల్లో సాధారణంగా కనిపించే డార్క్ ఫ్రేమ్స్‌కు పూర్తి భిన్నంగా ఈ భాగం ఉండబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఫ్లాష్‌బ్యాక్‌లో కనిపించే ప్రపంచం, పాత్రల మధ్య బాండింగ్స్, ఎమోషన్స్ సినిమాకు ప్రధాన బలంగా నిలవొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇక ఈ ఎమోషనల్ ట్రాక్‌లో కీలక పాత్ర పోషించబోతున్న వ్యక్తిగా మలయాళ నటి దర్శన రాజేంద్రన్ పేరు వినిపిస్తోంది. ఇప్పటికే ఆమె చిత్ర యూనిట్‌లో చేరినట్లు వార్తలు వస్తుండగా, కథలో భావోద్వేగాలకు కేంద్ర బిందువుగా నిలిచే పాత్రను ఆమె పోషిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. సహజమైన నటనతో మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శనకు, డ్రాగన్ కెరీర్‌లో అతిపెద్ద అవకాశంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమాలో ఎన్టీఆర్ లైఫ్ లో కీలక మలుపు తీసుకువచ్చే వ్యక్తిగా ఆమె కనిపించవచ్చనే ప్రచారం జరుగుతోంది. అదే నిజమైతే యాక్షన్‌తో పాటు ఎమోషన్‌ను సమతుల్యం చేసే పాత్రగా దర్శన క్యారెక్టర్ నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాలో బాలీవుడ్ నుంచి అనిల్ కపూర్ నటిస్తుండటంతో బాలీవుడ్ లో సినిమాకు మంచి మార్కెట్ ఏర్పడే అవకాశముంది. ఇప్పుడు మలయాళ నటి కూడా సినిమాలో భాగమైతే అక్కడ కూడా ఈ సినిమాకు మంచి మార్కెట్ తో పాటూ భారీ ఓపెనింగ్స్ కు అవకాశముంది.మరోవైపు చిత్ర బృందం నెక్స్ట్ షెడ్యూల్‌కు కూడా సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో ఓ కీలక సాంగ్ ను తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. ఫ్లాష్‌బ్యాక్ నేపథ్యంలో వచ్చే ఈ సాంగ్ కథనంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగి ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఎన్టీఆర్‌కు ఇప్పటివరకు కనిపించని కొత్త లుక్, కొత్త బాడీ లాంగ్వేజ్ కూడా ఈ ఎపిసోడ్‌లో కనిపించవచ్చనే ప్రచారం అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది.

మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజా సమాచారం ప్రకారం చూస్తే, డ్రాగన్ లో యాక్షన్ సన్నివేశాల కంటే కూడా ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకునేది ఆ కలర్‌ఫుల్ ఫ్లాష్‌బ్యాక్, దానికి ముడిపడిన ఎమోషనల్ జర్నీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే ప్రశాంత్ నీల్ కెరీర్‌లో ఇది మరో కొత్త యాంగిల్ ను పరిచయం చేసే సినిమాగా నిలిచే అవకాశం ఉంది.

## శివంగి వర్మ సొగసైన లుక్స్



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com